
# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 6 సంచిక -08 కృష్ణా/విజయవాడ ఆగష్టు - 2025 పేజీలు - 36 రూ.20.00




పొజిషన్ ఐడిలు, డిడిఓ కోడ్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఖజానాధికారి వారికి ప్రాతినిధ్యం చేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు


పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ వారికి ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం చేసిన ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, యుటియఫ్ రాష్ట్ర ఎన్.వెంకటేశ్వర్లు


ఏఎస్ఆర్ పాడేరు జిల్లా డిఇఓ గారికి ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిస్తున్న యుటియఫ్ రాష్ట్ర బాధ్యులు & విశాఖ, అనకాపల్లి, పాడేరు జిల్లాల బాధ్యులు


పిఆర్సి, డిఏలు, బకాయిలు, 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ అమలు మొ॥ అంశాలపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వారికి ఏపిజెఏసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది


2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని నిరసన చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్


10వ తరగతి ఇంగ్లీషు, సోషల్ సిలబస్ తగ్గించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరక్టర్ వారికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రాతినిధ్యం

## ఉద్యమ శిక్షణా తరగతులు


ఎన్.వెంకటేశ్వర్లు


కె.ఎస్.ఎస్.ప్రసాద్


కె.ఎస్.లక్ష్మణరావు


కె.శ్రీనివాసరావు

కె. సురేష్ కుమార్

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

కె.సురేష్ కుమార్
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
జె.రామకృష్ణ

ఈ సంచికలో...


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| చిలకమ్మ చదువు (పుస్తక సమీక్ష) | - 05 |
| మనం భారతీయులం... మనమంతా.... | - 06 |
| ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రూట్... | - 07 |
| ఎస్‌టిఎఫ్ఐ 9వ ఆల్ ఇండియా మహాసభలు | - 09 |
| పాఠ్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన.... | - 11 |
| మాతృభాషల రక్షణతోనే విద్యాభివృద్ధి | - 13 |
| మానవుడే మహానీయుడు | - 15 |
| ప్రశ్నోత్తరాలు | - 16 |
| ఉద్యమ వార్తలు | - 17 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |


5 సం॥ చందా : ₹ 850-00
2 సం॥ చందా : ₹ 375-00
సం॥ చందా : ₹ 200-00

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# క్విట్ నాన్ టీచింగ్ వర్క్స్ - సేవ్ స్కూల్స్

జాతీయోద్యమ కాలంలో 1942 ఆగస్టు 8న ప్రారంభమైన చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుత పరిస్థితుల్లో మన ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులపై ఉద్యమం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి.

బదిలీలు, పదోన్నతుల ప్రహసనం పూర్తయి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ సగానికి పైగా ఉపాధ్యాయులు ఏదో ఒక రూపంలో పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారు. డీఎస్సీ పరీక్షలు పూర్తయినా నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి. ఇలాంటి కారణాలవల్ల ఒక వైపు ఉపాధ్యాయుల లేమితో పాఠశాలలు మూలుగుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మరోవైపు ఉపాధ్యాయుల బోధనేతర పనులతో విద్యార్థుల చదువు చట్టుబండలవుతుంది. పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల సేకరణ మరియు ఐదేళ్లకోసారి జరిగే సాధారణ ఎన్నికల విధులు మినహా ఎలాంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులతో చేయించరాదని విద్యాహక్కు చట్టం ఆధారంగా ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కుతున్నాయి. ఫలితంగా పాఠశాలల్లో బోధన మినహా బోధనేతర పనులే ఉపాధ్యాయ వృత్తిగా మారింది. "అడిగేవాడికి చెప్పేవాడు లోకువ" అన్నట్లు అడిగిన సమాచారాన్ని పదేపదే ప్రతిరోజు అడగడం, స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని నియంతృత్వ పోకడలతో బెదిరించడం, పాలకుల ప్రాపకం కోసం పనిచేసే అధికారులకు షరా మామూలైంది. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు దగ్గర నుండి ప్రతి విషయము ఆన్‌లైన్ కావడం వల్ల ఆన్లైన్ పనులు వివిధ కారణాలవల్ల టెక్నికల్ సమస్యల వల్ల ఆలస్యం కావడము వంటి కారణాల చేత బోధన సమయం హరించుకుపోతుంది. సిబ్బంది క్యాడర్ వివరాలు, విద్యార్థుల సంఖ్య వివరాలు పంపించడము నిత్య కృత్యమైంది.

ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రాపకం కోసం రాష్ట్ర ప్రభుత్వము, సంబంధిత అధికారులు గిన్నిస్ రికార్డుల కోసం పడుతున్న తపన "ఎంకి పెళ్లి సుబ్బి చావు కొచ్చినట్లు" గా ఉంది. "యోగాంధ్ర డే" కొరకు ప్రభుత్వము, దాని అధికారులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. జూన్ 21న కార్యక్రమం జరిగితే వారానికి ముందు పది రోజుల పాటు అన్ని పాఠశాలల్లో బోధన సమయం హరించుకు పోయింది. యోగ ప్రాక్టీసు, యోగ డే ఏర్పాట్లు ప్రతిరోజు ఫోటోలు అప్లోడ్ చేయడం వంటి పనులకే సమయం అంతా సరిపోయింది. జూలై 10న జరిగిన మెగా 'పిటిఎం' కూడా గిన్నిస్ రికార్డుల కోసమే అంటూ అధికారులు చేసిన ఒత్తిడి విద్యార్థులను బోధనకు దూరం చేయడమే కాక ఉపాధ్యాయులను మరింత ఒత్తిడికి గురి చేసింది. విద్యార్థుల రిజిస్ట్రేషన్, ఎస్ఎంసి సభ్యులు మరియు తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్, విట్నెస్ ఆఫీసర్ రిజిస్ట్రేషన్, గెస్ట్‌ల రిజిస్ట్రేషన్, గ్రీన్ పాస్పోర్టు అంటూ నానా యాగీ చేసిన అధికారులు సదరు సమావేశం జరిగిన రోజు వీడియోలు, ఫోటోలు, విట్నెస్ కాపీలు ఆన్లైన్లో అప్లోడ్ చేయడం, ఆ తర్వాత అవి సరిగా లేవంటూ వాటికోసం వారం రోజులపాటు ఉపాధ్యాయులందరినీ అదే పనిలో పెట్టడం ఇదంతా బోధన కుంటుపడేట్లు చేయటమే.

'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర' కిట్ల పంపిణీ పాఠశాల ప్రారంభమైన వెంటనే జరగాలని ఒక వైపు చెబుతూనే ఆన్లైన్ సర్వర్ పనిలో లేకపోవడం వల్ల నెల తర్వాత వెంటనే ఆన్లైన్ పనిచేయాలంటూ ఒత్తిడి పెట్టడం, సన్న బియ్యం పంపిణీ నెపంతో డొక్కా సీతమ్మ 'ఎండీఎం' యాప్‌నందు ప్రతి బియ్యం ప్యాకెట్ స్కాన్ చేయాలనే పనులతోనే సమయమంతా సరిపోతుంది. ఇంకోవైపు ఉన్న కొద్దిమంది టీచర్‌లలోనే కొంతమందికి లీడర్‌షిప్ ట్రైనింగులు, ఎఫ్.ఎల్.ఎన్ ట్రైనింగ్‌ల పేరుతో పాఠశాలకు రాకుండా నియంత్రించడం కేంద్ర ప్రభుత్వం 'కర్మయోగి శిక్షణ' పేరుతో ఆన్‌లైన్‌లో ఇస్తున్న ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ట్రైనింగ్ ప్రతి టీచరు పూర్తి చేయాలని చెప్పి 18 కోర్సుల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్‌లోనే గడపాల్సిన పరిస్థితి. అది పూర్తి చేయకపోతే చర్యలు ఉంటాయని బెదిరింపులు వల్ల ఉపాధ్యాయులు మానసికంగా కూడా నలిగి పోతున్నారు.

విద్యార్థులకు చైల్డ్ ఐడి, పెన్ ఐడి, అపార్ ఐడి పేర్లతో గంటలకొద్దీ సమయము వృథా అవుతున్నది. వీరికి ఆధార్ నంబర్ ఉండనే ఉంది. అయినా ఒక విద్యార్థికి ఇన్ని నంబర్లు ఎందుకో ప్రభుత్వమే చెప్పాలి. యు-డైస్ అప్‌డేషన్ పేరుతో నెలల తరబడి సమయం వృథా అవుతున్నది. యాప్‌ల గోల తగ్గిస్తామన్న ప్రభుత్వం "లీప్" పేరుతో ఒకే యాప్ పెట్టినప్పటికీ అన్ని యాప్‌లూ అందులోనే ఉంచి మరింత భారం పెంచడం విశేషం. ప్రతినెల మూడవ శనివారము ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర 'పేరుతో ప్రదర్శనలు, కార్యక్రమాలు, మధ్యాహ్నం నుండి స్కూల్ కాంప్లెక్స్ పేరుతో "విద్యార్థులు ఇంటికి ఉపాధ్యాయులు ఏమి చేయాలో తెలియని క్లస్టర్ పాఠశాలకు". ఇలా "ఎంచబోతే మంచం నిండా కంతలే" చాక్‌పీస్‌తో బ్లాక్ బోర్డు వద్ద ఉండాల్సిన ఉపాధ్యా యులు కంప్యూటర్ కో, మొబైల్ కో అతుక్కొనేలా ప్రభుత్వ విధానాలున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైంది. అదే సమయంలో 'తల్లికి వందనం' పేరుతో విద్యార్థులందరికీ వేల రూపాయలు పంపిణీ చేయడం వల్ల సహజంగానే తల్లిదండ్రుల చూపు బోధనకు దూరంగా ఉన్న వీధి బడి నుండి బోధనకే పరిమితమైన ప్రైవేట్ పాఠశాల వైపు పడుతుంది. అలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోయి ప్రభుత్వ పాఠశాల రంగం కునారిల్లిపోతుంది. ఇదంతా చూస్తుంటే ప్రభుత్వము చాలా ప్రణాళికా బద్ధంగానే ప్రభుత్వ పాఠశాలల బాధ్యతనుండి తప్పుకో చూస్తుందని, ఇందులో అధికారులందరినీ భాగస్వాములను చేసి ఆ పాపము భవిష్యత్తులో ఉపాధ్యాయులపైకి నెట్టే ప్రయత్నం చేస్తుందని అర్థం అవుతుంది.

గనుక, 1942 ఆగస్టు నెలలో జరిగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో ఈ ఆగస్టు నెలలో "క్విట్ నాన్ టీచింగ్ వర్క్స్" లేదా "క్విట్ మొబైల్" పేరుతో ఉద్యమించకపోతే ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకమే!

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : K SURESH KUMAR

# పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | 4 | | ■ |
| | ■ | | ■ | 5 | ■ | | ■ | 6 |
| ■ | 7 | ■ | 8 | | ■ | | ■ | |
| 9 | | | ■ | 10 | | ■ | ■ | |
| | ■ | ■ | 11 | | ■ | 12 | | |
| 13 | | | ■ | ■ | 14 | | ■ | |
| ■ | ■ | ■ | 15 | ■ | ■ | 16 | | ■ |
| 17 | | 18 | | | ■ | ■ | ■ | 19 |
| ■ | ■ | | ■ | ■ | 20 | | | |

## గత జూలై నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 వి | 2 మా | నం | ■ | 3 కే | 4 ర | ళ | ■ |
| 5 ది | ■ | త | ■ | 6 మ | ■ | వి | ■ | 7 గో |
| 8 వి | ల్లు | ■ | 9 చ | ద్ద | న్నం | ■ | 10 కో | వా |
| ■ | ■ | 11 అ | ■ | తు | ■ | 12 బ | ■ | ■ |
| 13 గు | ల్ల | ల | మో | ■ | 14 ప | ది | ల | ము |
| ■ | ■ | లు | ■ | 15 తె | ■ | లీ | ■ | ■ |
| 16 వె | ల్ల | ■ | 17 ప | నా | మా | ■ | 18 యూ | 19 రో |
| ల | ■ | 20 జా | ■ | లి | ■ | 21 తీ | ■ | లు |
| ■ | 22 హ | వా | నా | ■ | 23 ఆ | రు | ద్ర | ■ |

## ఆధారాలు

– యం.జోగిరాజు

**అడ్డం**

1) గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ
3) ఒక సినీ కవి చిన్నగా
8) అమృతం
9) నేత్రం
10) నటించే స్త్రీ
11) పాకే జీవి
12) ఒక రకం చేప
13) కౌరవుల సోదరి
14) పగలు కానిది
16) స్టోరీ
17) మన రాష్ట్రపతి
18) కన్నడ రాష్ట్రము

**నిలువు**

1) దేశంలో చిన్న రాష్ట్రం
2) ఒక నక్షత్రం
4) కాయిన్ తెలుగులో
5) ఫ్యూయల్
6) టంగుటూరి ప్రకాశం బిరుదు
7) భ్రమ
9) డబ్బు, క్యాష్
15) బజ్జీలలో వేసేది
18) వెలిగిస్తే వెలుగునిచ్చేది
19) చీర

....(సమాధానాలు వచ్చే సంచికలో..)

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2025 ఆగష్టు 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం మే నెల విజేతలు

1. **ఎన్.భారతి,** పెనుగంచిప్రోలు, ఎన్.టి.ఆర్.జిల్లా
2. **ఈడే వెంకట భరత కుమారి,** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
3. **షేక్ షావలి,** విడవలూరు, నెల్లూరు జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

## దానికి దూరంగా ఉందాం...

అదే కదా మనకు బడిలో,ఇంటిలో పిల్లలకు దూరం చేసింది...
అదే కదా ఆప్యాయతలను ఛిద్రం చేసింది
అదే కదా మానవ సంబంధాల్ని కకావికలం చేసింది
అదే కదా పాఠంలో దూతి ఉపాధ్యాయుల అవసరం లేదని చెప్పింది.
ఇంటికి వెళ్ళాక నీ పాఠంలో పిల్లలు తలదూర్చడం లేదు
దానిలో మునిగి తెలియాడుతున్నారు కాదంటావా మాస్టారు/మేడం.
దానితోనే నీ హాజరు...
దానితోనే నీ పాఠశాలలో యాప్‌లు
దానివల్లె బోధనా సమయం హరించేది...
పుట్టిన పిల్లోడు ఏడుపు దానితో మాయం....
దానితోనే అన్నం, దానితోనే ఆటలు పాటలు
దాని ధ్యాసలో పడితే
నీకు పిల్లలు దూరం అయిపోతే...
మనబడి కనుమరుగు అయితే....
మానవత్వం మాయమైపోతే...
బడిలో మానవ సంబంధాలు ఎక్కడ....



దూర ప్రాంతాలతో ఉండే వాళ్ళతో దానితో మాట్లాడుకుందాం
దగ్గరగా ఉండే వాళ్ళతో కలిసి మాట్లాడుకొందాము
అన్నం తినడం అవసరమే ... అతిగా తింటే రొంతులు అవుతాయి
టెక్నాలజీ అవసరమే.... అతిగా వాడితే మానవ బుర్ర మొద్దు బారుతుంది
దాన్ని పక్కన పెడదాం...అవసరం మేరకే వినియోగిద్దాం
మానవ సంబంధాల్ని చావకుండా బతికిద్దాము...
సమాజాన్నంతా ఉద్ధరించక పోవచ్చు
మన బడిలో కొద్దిమంది నయినా మారుద్దాము...
అది లేని బడిగా మారుద్దాం..
మనం మన పిల్లలకైనా ఆదర్శంగా ఉందాం...
రాబోయే తరం బావిలో పడ్డ సూదిలాగా
దానిలో పడ్డ మనిషి లాగా మారితే
ఈ సమాజం ఏమైపోతుంది
ఎవరు ఈ సమాజాన్ని రక్షించేది...



నీవు నేర్పే ప్రతి అక్షరం
సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం
మన చేతిలోనే ఉంది సమాజం మార్పు
మంచి చెడులను చెప్పగలిగే శక్తి మనం మాత్రమే చేయగలం...
ఆలోచించండి .... అది లేని బడిగా మారుద్దాము...

పుస్తకసమీక్ష

# చిలకమ్మ చదువు

## విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ రచించిన వాటిల్లో ఒకటైన మంచిపుస్తకం చిలకమ్మ చదువు



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా


నేర్చుకోవడం జీవితం నుంచి వేరైన నాటి నుంచి 'చదువు' మొదలయ్యింది. ఈ చదువు ఉన్న వారికీ, లేనివారికీ మధ్య వివక్షత చూపుతూ ఉన్న వారిని అందలం ఎక్కిస్తూనే, ఇంకోవైపు చింతబెత్తం, బట్టీ పట్టడం, మూసపోత మూక ఆలోచన విధానాన్ని ప్రోత్సహిస్తూ వస్తోంది. చదువును ఆసక్తికరంగా, సృజనాత్మకంగా, ఆనందదాయకంగా, జీవితంతో సంబంధం గలదిగా మలచటానికి సమాంతరంగా అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ విషయంలో మన దేశంలో ఠాగూర్, గిజుభాయి వంటి వారి ఆలోచనలు ఎందరికో ప్రేరణగా నిలిచాయి. ఇటువంటి తత్వవేత్తలు, విద్యావేత్తల గురించి, చదువులలో ప్రయోగాల గురించి ఆరు పుస్తకాలను కూర్చి 'చదువులు కొత్తదారులు' పేరుతో జనవిజ్ఞాన వేదిక, మంచి పుస్తకం కలిసి" విజ్ఞాన ప్రచురణలు" అనే పేరుతో ప్రచురించటం సంతోషం. అన్ని వేళలా, అన్ని సందర్భాలలో పిల్లల పక్షాన ఉండటమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయవలసిన పని అని ఈ పుస్తకాలు చెబుతాయి. ఇంకెందరో విద్యావేత్తలూ, వారి ప్రయోగాలూ ఇందులో చోటు చేసుకోక పోయినప్పటికీ ఈ ప్రయత్నం చదువుతో ముడిపడిన వారందరికీ – విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లల బాగుకోరే వారందరికీ ఉపయోగకరంగా ఉంటుంది, ఆలోచనలకు ఊతమవుతుంది అని చెప్పవచ్చు.

జాతీయ సాక్షరతా మిషన్ సహాయంతో భారత జ్ఞానవిజ్ఞాన సమితి, న్యూఢిల్లీ, ప్రజల చదువుల ఉద్యమం (జనవాచ్ ఆందోళన్) పేరుతో బాలల పుస్తకమాలగా దాదాపు 60 పుస్తకాలు ప్రచురించింది. గ్రామీణ ప్రజలు, పిల్లల్లో చదవటం పట్ల ఆసక్తి కలిగించటం ఈ పుస్తకాల ఉద్దేశం.

ఈ ఆరు పుస్తకాలు ప్రత్యేకించి 'చదువు'కి సంబంధించి ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, తత్వవేత్తలు, కార్యకర్తలు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రచురించటం జరిగింది.

రచయిత ఆనాటి స్థితి గతులను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని కలాన్ని ఆయుధంగా మలచిన పుస్తకం చిలకమ్మ చదువు. ప్రస్తుతం వారే ఉండి ఉంటే ఇంకొన్ని సమూల మార్పులు ఎత్తి చూపుతూ మరొక సంపుటిని వారి కలం నుండి జాలు వార్చే వారేమో అనిపించకమానదు మనకు ఈ పుస్తకం చదివిన మరుక్షణం. ఒకానొక రాజు గారి ఆస్థానంలో ఒక చిలుక ఉండేది. అది అందంగా పాడుతుంది కానీ శాస్త్రాలు చదవలేదని, దుముకుతుంది, ఎగురుతుంది కానీ దానికి నియమాలు, ఆచారాలు, చట్టం గురించి తెలియదు కాబట్టి దానికి చదువు చెప్పండని మంత్రి తో చెప్పి రాజుగారి మేనల్లుడికి బాధ్యతలు అప్పగించటంతో కథ మొదలు పెట్టారు కవి.

తొలిగా పండితుల సభలో మేధావులు అందరూ దీర్ఘంగా అలోచించి పక్షి చిన్న గూట్లో విద్య అనే బరువైన వస్తువు పెట్టడం కుదరదంటూ దానికోసం పంజరం చేయాలని ఒకరు చెప్పటం వడ్రంగిని పిలిచి సుందరమైన పంజరం చేయించటం చకచకా జరిగిపోతాయి.




పుస్తకాలు తెప్పించి వాటికి అనుకరణలు వ్రాయించి, వాటిని చించి, బలవంతంగా చిలుక నోట్లో కలం పాళీ తో కూరటం, ఆహారం లేక ఇదంతా రుచించని పక్షి పంజరం కడ్డీలు కొరకటంతో ఆగ్రహించి పక్షి రెక్కలు కత్తిరించటం దాకా సాగుతుంది ఈ విధ్వంసకాండ.

రాజ్యంలో రాజు గారి దయతో వారి మేనల్లుడితో పాటు ఒకరనేమీ, వడ్రంగుల, కమ్మరుల, పండితుల, అనువాదకుల, సైనికుల,మరమ్మత్తులు చేసే కార్మికుల, చుట్టం చూపుగా చూడ వచ్చిపోయే అమ్మతరపు, అయ్య తరపు బంధువుల, వాయిద్యకారుల, బొజ్జలు నిండాయి కానీ చివరికి ఇన్ని ఆర్భాటపు ఖర్చులు వృధాగా మిగిలి స్వేచ్ఛలేక, స్వతంత్రం కోల్పోయి, దాని యదార్ధ స్వభావం వదులుకోలేని ఆ చిలుక ప్రాణాలు గాలిలో కలిసిపోవటం మాత్రం రాజుకి ఆగ్రహం తెప్పిస్తుంది.

చివరికి తాము చేసిన తప్పును గ్రహించని రాజు బంధువులు "ఈ రాజ్యంలో పక్షుల గురించి అడగొద్దు వాటికి తెలివి అసలు లేనేలేదు దానికి తోడు ప్రస్తుతం కృతజ్ఞత కూడా లేకపోయింది" అంటూ శాపనార్ధాలు పెట్టడం కొసమెరుపు.

చివరికి రెక్కలు లేని చిలుక నోటి నుండి ఎటువంటి ప్రతిస్పందన రాకపోగా దాని పొట్టలో నుండి పుస్తకాల పేజీల చప్పుడు మాత్రం గర గరమంటూ వినపడగా బయటి ప్రకృతిలో నవవసంత దక్షిణ దిశ గాలికి మొగ్గలు, పూలు ఓ నిట్టూర్పు విడిచాయి అంటూ కవీశ్వరుల సానుభూతి పర్వంతో ముగుస్తుందీ రచన.

# మనం భారతీయులం... మనమంతా బంధువులం



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

చేప బ్రతకాలంటే నీటిలో ఉన్న ఆక్సిజన్‌ని మొప్పల ద్వారా స్వీకరించగలగాలి. మరింత అభివృద్ధి చెందాలంటే నీటిలో ఉన్న లవణాల్ని ఆహారంగా మార్చగలగాలి లేదా బయటనుంచి అందించే ఆహారాన్ని స్వీకరించగలగాలి. మనిషి బ్రతకాలంటే గాలిలో ఉన్న ఆక్సిజన్‌ను పీల్చుకోగలిగిన ఊపిరితిత్తులు బలంగా ఉండాలి. తిన్న ఆహారం జీర్ణం చేసే ఆమ్లం కాలేయం నుంచి ఉత్పత్తి కావాలి. పనికొచ్చే పదార్థం చిన్న ప్రేగుల ద్వారా రక్తంలో కలవాలి. పనికిరాని వ్యర్థం పెద్దప్రేగుల ద్వారా బయటికి రావాలి. మొక్కలు బ్రతకాలంటే ఆకులు సూర్యరశ్మిని, గాలిలో ఉన్న కార్బన్‌డయాక్సైడ్‌ని గ్రహించాలి. ఆక్సిజన్‌ను ఉపయోగించుకోవాలి. నేలలో ఉన్న లవణాలను నీటి ద్వారా కరిగించుకుని వేర్ల ద్వారా స్వీకరించుకోవాలి. మనిషి, చెట్టు, చేప ప్రకృతిలో ఉన్న జీవులు ఏవైనా ఈ ప్రాసెస్‌ని నిరంతరం నడుపుతూనే ఉండాలి. ఇక్కడ ఎక్కడ మొక్కకు, ఆహారానికి, నీటికి గాలికి బేధాభిప్రాయాలు లేవు... విభజన అంశాలు లేవు... ఒకదానిని మరొకటి అనుమానంతో, అవమానంతో చూసుకునే పరిస్థితులు లేవు.

మనిషిని ఆహారం నోటికి అందాలంటే కష్టజీవులు, శ్రమ జీవులు సేద్యం చేయాలి. ఆ వడ్లు యంత్రం ద్వారా బియ్యంగా మారుతుంది. ఎవరో ప్యాక్ చేస్తారు, మరెవరో మన ఇంటి తెస్తారు. ఎక్కువమంది మనకు మనమే భోజనం వండుకుంటాం. ఆ వండుకునే పాత్రలు కూడా ఎక్కడో ఎవరో తయారు చేస్తారు. కొద్దిమందికి బయటనుండి ఎవరో మనిషి వచ్చి వంట చేస్తారు. శ్రమజీవులు, యంత్రాల తయారు చేసేవారు, వంట చేసేవారు, ప్యాకింగ్ చేసేవారిలో విభజన, భేదాభిప్రాయాలు చూడడం లేదు. ఒకవేళ అలా చూస్తే బ్రతకగలమా.

2020-21 సంవత్సరాలలో కరోనా సమయం. హాస్పిటల్ లో చేరిన వారికి నర్సులు, డాక్టర్లు, పారిశుద్ధ కార్మికులు, పోలీసులు, ఉపాధ్యాయులు అందరూ సేవ చేశారు. ఒకవేళ కరోనాతో చనిపోతే వారి దగ్గరికి కుటుంబ సభ్యులు వెళ్ళలేని పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థలు, కొన్ని యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు దహన కార్యక్రమాలు చేసాయి. మరి వీరిని ఏ దృష్టితో చూడాలి. వీరిని ఏ భావంతో చూడాలి.

ఈ మధ్యన మరీ దారుణంగా మీరు ఎవరు?.. ఇలా అనుమానపు చూపులతో చూడడం ఎక్కువయ్యింది. విద్వేషాలు రగిలించే పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఒకరిని ఒకరు అనుమానించు కుని, అవమానించుకుని ఘర్షణ పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో పల్లెటూర్లలో ఏ కుటుంబంలోనైనా పెళ్లి జరిగితే ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అందర్నీ పిలిచి అందరికీ భోజనాలు పెట్టి, అందరూ ఆ భోజనాల తయారీలో పాల్గొని చాలా సమిష్టిగా కలిసి ఉండేటువంటి చోట్ల కూడా నేడు విభజించుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఎవరికి లాభం. ఎవరికి నష్టం.

ప్రజలు, కష్టజీవులు ఐక్యంగా ఉంటే పల్లెటూర్లు, పట్టణాలు, దేశం ఐక్యంగా ఉంటాయి. దేశం ఐక్యంగా ఉంటే శత్రు దేశాల విమర్శలను, చర్యలను ఐక్యంగా త్రిప్పి కొట్టగలం. దేశంలోనే ఒకరిని మరొకరు శత్రువులుగా చూసుకుంటే మన దేశ ఐక్యతను ఎలా సాధించగలము.

దేశంలో ఎవరికైనా రకరకాల భావాలు, విభజన ఆలోచనలు వుండవచ్చునేమో... కాని, ఉపాధ్యాయులకు బడిలో భిన్న అంశాలు ఉండవచ్చా?. పాఠశాలలో రకరకాల భావజాలం కలిగిన వారు, భిన్న ఆచారాలు కలిగిన వారు, రకరకాల ఆహారపు అలవాట్లు కలిగిన వారు మన పాఠశాలకు విద్యార్థులుగా వస్తున్నారు. ఆ పిల్లలందరికీ మనం చెప్పాల్సింది శాస్త్రీయంగా నిరూపించిన అంశాలు మాత్రమే పాఠశాలలో బోధించాలి. రాజ్యాంగం చెప్పిన కులం, మతం, ప్రాంతం, భాష, రంగు, లింగ వివక్షత లేని సమాజం స్థాపించటం లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలి. దీనికి భిన్నంగా పాఠశాలల్లో రకరకాల సాంప్రదాయ పద్ధతులను ఆచరిస్తూంటే పిల్లలలో చిన్ననాటి నుంచి సమానత్వ భావన బలహీన పడుతుంది. ఇది దేశానికి నష్టం. అందుకనే ఉపాధ్యాయులం మన భావాలు, మన ఆలోచనలు, మన సంప్రదా యాలు ఏమైనా ఇంటికే పరిమితం చేసుకుని బడిలో రాజ్యాంగ చెప్పిన సమానత్వ భావం నేర్పే ప్రయత్నం చేయాలి. ఈ దేశ సంపద అందరూ కలిసి సృష్టించుకున్నది. అందరికీ అనుభవించే హక్కు ఉంది. అందరికి ఫలితాలు ఉండాలి. అందరినీ సమానంగా చూడా లనే సమైక్య జీవన సౌందర్య సమాజాన్ని నిర్మించుకునే దానికోసం భావి భారత పౌరులను తయారు చేయాలి.

ఒకసారి ఆలోచించండి... అక్కడక్కడ ఇలాంటి చిన్న చిన్న అంశాలు ఈ మధ్య కాలంలో పెద్ద పెద్ద అంశాలుగా చిత్రీకరిం చుకుని మనకి మనమే విభజన రేఖలను గీసుకుంటున్న పరిస్థితులు కనబడుతున్నాయి. దేశ భావిభారత పౌరులను తయారు చేసుకునే క్షేత్రంలో విభజన అంశాల స్థానంలో సమిష్టి భావన, మనం భారతీయులం, మనమంతా బంధువులం అనే అంశాలను నేర్పడానికి ప్రాధాన్యతనివ్వాలి.

ప్రకృతి, మానవుడు, సమాజం ఒకదానికొకటి అంతర్ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. మనిషి అనుభవించే ప్రతి వస్తువు మానవజాతి ఏర్పడిన నాటి నుండి సమిష్టిగా ఉత్పత్తి చేసుకుం టున్నాము. ఇప్పుడు విభజన అంశాలు ముందుకు తీసుకురావడంలో ఎవరి ప్రయోజనము ఉందో? నిగ్గు తేల్చాలి. నిజంవైపు నిలబడాలి, సమిష్టితత్వమే ఈ దేశానికి రక్ష.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రూట్ మ్యాప్ ప్రకటించాలి...

- తక్షణమే పి.ఆర్.సి కమిషనర్ నియామకం చేపట్టాలి.
- పెండింగ్ డిఎలను సత్వరమే చెల్లించండి
- ఉద్యోగుల అసంతృప్తి అర్థం చేసుకోండి.
- ప్రభుత్వం ఉద్యోగ సమస్యలపై దృష్టి పెట్టాలి.

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై తక్షణమే రూట్ మ్యాప్ ప్రకటించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపిజెఏసి) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

జూలై 3వ తేదీన ఏపిఎన్‌జిఓ హోమ్‌లో జి. హృదయ రాజు అధ్యక్షతన జరిగిన జెఏసి సెక్రటేరియేట్ సమావేశంలో జెఏసి చైర్మన్ కె. శివారెడ్డి రిటైర్ కావడంతో ఆయన స్థానంలో ఏపిఎన్‌జిఓ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్‌ను జెఏసి నూతన చైర్మన్‌గా, ఏపి ఎన్‌జిఓ ప్రధానకార్యదర్శి డి.వి. రమణను ఏపిజెఏసి డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్ను కోవడం జరిగింది.

ఈ సందర్భంగా జెఏసి సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్ జెఏసి కార్యకలాపాల నివేదికతో పాటు చేసిన ప్రాతి నిధ్యాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాల్సిన సమస్యలను వివరించారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను సమావేశం చర్చించింది. 12వ పిఆర్‌సి కమీషనర్‌ను వెంటనే నియమించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల బకాయిలు ముఖ్యంగా సరెండర్ లీవులు, పెన్షనర్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని, సెప్టెంబర్ 2004కు ముందు నియామకం పూర్తి అయిన 11,500మందికి తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ఇహెచ్‌ఎస్‌కు జమ చేయాలని, మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని మొ॥ 14 అంశాలపై చర్చించి డిమాండ్లు రూపొందించడం జరిగింది.

అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో ఏపిజెఏసి చైర్మన్ ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా వివిధ రూపాల్లో నష్టపోయిన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో నూతన ప్రభుత్వానికి మద్దతు పలికామన్నారు. అపరిష్కృతం గా ఉన్న తమ సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సైతం ప్రకటించిందని గుర్తు చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వానికి ఏడాది కాలం సమయం ఇచ్చామని, కాని ప్రభుత్వ మాత్రం ఉద్యోగుల సమస్యలపై నిష్క్రియాపరత్వం ప్రదర్శిస్తోందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 27 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని, నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు 7500 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించిందన్నారు. ఇప్పటికే మూడు డిఏలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, జూలైలో నాల్గవ డిఏ ప్రకటించాల్సి ఉందన్నారు. కేవలం వైద్య, ఉపాధ్యాయ రంగాలలో ఉన్న పోస్టులు మాత్రమే భర్తీ చేస్తు న్నారని తెలిపారు.



వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శ్రీ కె.విజయానంద్, ఐ.ఏ.ఎస్. వారిని కలిసి ఉద్యోగులకి రావాల్సిన పెండింగ్ డి.ఏలు, పి.ఆర్.సి.కమిషన్ నియామకం.. హెల్త్ కార్డ్స్ ఇత్యాది అంశాలపై అర్జీలని ఇచ్చి త్వరితగతిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కోరిన రాష్ట్ర జె.ఏ.సి.చైర్మన్ అలపర్తి విద్యా సాగర్, సెక్రెటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డి.వి.రమణ, కో-చైర్మన్ జి.హృదయ రాజు, చెన్నుపాటి మంజుల, ఎన్. చంద్రశేఖర్, వైస్ ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్, ఏపిసిపిఎస్ ఇఏ ప్రధాన కార్యదర్శి సి.ఎం.దాస్, అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ ఆర్ ఎస్.హరనాథ్, గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.డి.జానీ పాషా, ఎన్.ఎం.యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.రాజేష్ కుమార్, పశ్చిమగోదావరి జిల్లా జె.ఏ.సి కన్వీనర్ నెరుసు రామారావు, రాష్ట్ర ఎన్.జి.జి.ఓ.ల అసోసియేషన్ ప్రచార కార్యదర్శి జానకి.. విజయనగరం జిల్లా సహాధ్యక్షుడు కిషోర్.. ఏ.ఐ.ఎస్.జి.ఇ.ఎఫ్. కన్వీనర్ రాజ్యలక్ష్మి.. విజయవాడ నగర శాఖ అధ్యక్షుడు సి.హెచ్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలోని కీలకమైన రంగాలలో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, మొత్తం వాటిని భర్తీ చేయనప్పటికీ ఎంత పని ఒత్తిడిలోనైనా సరే రాష్ట్ర అభి వృద్ధిని కాంక్షించి ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రధానంగా నూతన పిఆర్‌సి కమిషనర్ నియామకం, డి.ఏ.ల మంజూరు, సరెండర్ లీవ్‌ల చెల్లింపు, పెన్షనర్లకు గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని పూరిస్తూ క్వాంటం పెన్షన్ విధా నంలో మార్పులు, ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఉద్యోగుల నుంచి సేకరిస్తున్న నిధులను సరాసరి ఆసుపత్రుల ఖాతాకు జమ చేసేలా మార్పులు చేయటం, సరెండర్ లీవుల చెల్లింపు వంటి ముఖ్యమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై సంప్రదింపులకు, ఆర్థిక ఆర్థికేతర విషయాలను చర్చించేందుకు ప్రభుత్వంలో ఒక కీలక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వం దృష్టి సారించుకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.

ఏపీ జెఎసి సెక్రెటరీ జనరల్ కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమీషనర్‌గా నియమించిన మన్మోహన్ సింగ్ రాజీనామ చేసి సంవత్సరం కాలం గడిచినా పిఆర్‌సి కమీషనర్‌గా మరొకరిని నియమించకుండా తాత్సారం చేయడం తగదన్నారు. పెండింగ్ డిఏలలో కనీసం రెండు డిఏలను అయినా తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7230కోట్లు బకాయిలు చెల్లించినా ప్రధానమైన సరెండర్ లీవులు, పిఆర్‌సి, డిఏ అరియర్లు దాదాపు 20వేల కోట్ల రూపాయలు పైబడి బకాయిలు ఉన్నాయన్నారు. తక్షణమే సరెండర్ లీవులు బకాయిలు విడుదల చేయాలని కోరారు.

2004 సెప్టెంబర్‌కు ముందు ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి ఓపిఎస్ విధానం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విధానం దేశంలోని ప్రధాన రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. 2014కు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా చేరిన 10,667మందిలో కేవలం 3వేల మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసారని, మిగిలిన 7వేలమందిని రెగ్యులరైజ్ చేసేందుకు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా జూనియర్ డిగ్రీ కాలేజీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలలో పారదర్శకత పాటించాలన్నారు. గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు.

గత ప్రభుత్వం పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచిందని, కానీ ఈ అవకాశం సహకార, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు వర్తింప చేయలేదన్నారు. వీరికి కూడా 62 సం॥లకు పదవి విరమణ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. పంచాయతీరాజ్ శాఖలో మాత్రం ఈ విధానం అమలు కాలేదని గుర్తు చేశారు. ఈ శాఖలో కూడా క్రమ పద్ధతిలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సత్వరమే స్పందించకపోతే ఉద్యోగ సంఘాలు ఉద్యమబాట పట్టక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమావేశంలో ఏపీఎన్‌జిఓ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, జేఏసీ సంఘాల నేతలు రఘునాథరెడ్డి (ఎస్.టి.యు), వై. శ్రీనివాసరావు (ఏపీ పిటిడి, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్), బండి శ్రీనివాసరావు (ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), జి.హృదయ రాజు (ఏపీటీఎఫ్1938), ఎన్. చంద్రశేఖర్ (నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం), పివి సాయికుమార్ (ఏపీ అగ్రికల్చరల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), కే. రవీంద్ర (ఏపీ పంచాయతీ రాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్), సిహెచ్ శ్రీనివాసరావు (ఏపీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీవోస్ అసోసియేషన్), డి.వెంకటేశ్వర్లు (రాష్ట్ర పెన్షనర్ల సంఘం), ఏ. సాంబశివరావు (ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్), సిహెచ్.మంజుల (ఏపీటీఎఫ్ 257), పాము శ్రీనివాసరావు (రాష్ట్ర ఖజానా ఉద్యోగుల సంఘం), వైవిడి. ప్రసాద్ (ఏపీ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్), ఆర్ఎస్. హరనాథ్ (పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్), బి. జానకి, (ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), వేణు మాధవరావు (ఏపీ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్), టి. కృష్ణ కిషోర్ (ఏపీ ఐటిఐ అండ్ డి.ఎల్.టి.సి. స్టాఫ్ అసోసియేషన్), బి. నరసింహులు (ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్), ఎస్. విద్య (మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం), బి. సేవా నాయక్ (ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీస్ ఫెడరేషన్), షేక్ మహమ్మద్ జానీ పాషా (గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం), ఎ.రంగారావు (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), బి. వెంకటేష్ బాబు (వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం), ఎస్.ఎల్. సోమయాజులు (ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్), వి.కృష్ణ (ఏపీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం), కె.ప్రకాశరావు (ఏపీ ప్రైమరీ టీచర్స్) తదితరులతో సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో జొప్పిస్తున్న మత విద్వేషం, ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా ఉపా ధ్యాయ వర్గాన్ని సమాయత్తం చేసే దిశగా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 9వ ఆల్ ఇండియా మహాసభలు ఆగష్టు 8,9,10 తేదీలలో కలకత్తాలో జరుగను న్నాయి. ఈ మహాసభలకు కలకత్తాలోని "మహాజాతి సదన్" వేదిక కానుంది.




**ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావం :**

వివిధ రాష్ట్రాలలో భావ సారూప్యత కలిగిన ఉపాధ్యాయ సంఘాల భాగస్వామ్యంతో అఖిలభారత స్థాయి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించేందుకు 1954లోనే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 1954 నాగపూర్‌లో 'ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐపిటిఎఫ్), 1961 మధ్య ప్రదేశ్ సాగర్‌లో 'ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్‌టిఎఫ్), 'ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీస్ అండ్ కాలేజీ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఫ్‌యుసిటిఓ) ఏర్పాటు కొంతవరకు అఖిలభారత ఐక్య ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి.

అయితే 1997 మార్చి 15,16 తేదీలలో మద్రాసులో జరిగిన అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల కన్వెన్షన్ అప్పటి వరకు ఉన్న స్థితిగతులను మార్చివేసింది. అఖిలభారత ఉపాధ్యాయ ఉద్యమానికి కొత్త ఊపిరులు ఊదింది. 8 రాష్ట్రాల నుండి పాల్గొన్న 9 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో 'కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూల్ టీచర్స్ ఆర్గనైజేషన్ (సిసిఎస్‌టిఓ) పేరుతో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు అయ్యింది. కా॥అజిత్‌బాగ్ చైర్మన్‌గా, కె.బాలకృష్ణ నంబియార్ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. తర్వాత కాలంలో బాలకృష్ణ నంబియార్ రిటైర్ కావడంతో ఆయన స్థానంలో మన రాష్ట్ర అధ్యక్షులు డి.రామిరెడ్డి కన్వీనర్‌గా ఎన్నికకావడం జరిగింది. ఈ కో-ఆర్డినేషన్ కమిటీ అనతికాలంలోనే వేగంగా ఎదిగింది.


కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

1997 జూలై 16న ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ డిమాండ్స్ డే, 1998, 2000 సంవత్సరాలలో జరిగిన అఖిలభారత సమ్మెలలో పాల్గొనడం, విద్యారంగంలో మతతత్వ ధోరణులను ప్రతిఘటిస్తూ వేలాది కరపత్రాలు అనేక భాషలలో ముద్రించి పంచడం, అఖిలభారత స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలపై 2000 మార్చి 16న 5 లక్షల సంతకాలతో ఒక మహా విజ్ఞాపన పత్రం రాష్ట్రపతికి సమర్పించడం దేశంలో అనేక రాష్ట్రాల ఉపాధ్యాయ ఉద్యమాలను ఉత్తేజితం చేసింది.

ఈ క్రమంలో పశ్చిమబెంగాల్ కలకత్తాలో 2000 సం॥ మార్చి 11 నుండి 13 వరకు జరిగిన సిసిఎస్‌టిఓ రెండవ కన్వెన్షన్ అఖిల భారత ఉపాధ్యాయ సంఘం స్థాపనకు నాంది పలికింది. ఈ కన్వెన్షన్‌కు కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, త్రిపుర, పశ్చిమబెంగాల్ నుండి 15 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, ఒరిస్సాల నుండి కొన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పరిశీలకులుగా వచ్చారు.

11-8-2000 సాయంత్రం 3.00లకు కలకత్తాలోని ప్రఖ్యాత "సాల్ట్ లేక్ స్టేడియం"లో బహిరంగ సభతో కన్వెన్షన్ ప్రారంభమయింది. ఆ సభకు బెంగాల్ వివిధ ప్రాంతాల నుండి జోరున కురుస్తున్న వర్షాన్ని కూడ లెక్కచేయకుండా 20వేలమంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. వారిలో 30 శాతం మహిళలు కావడం విశేషం. ఈ సందర్భంగా సభలో పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ప్రసంగిస్తూ అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులు వివరించి, పాలకవర్గాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలను ఖండించారు. అందరికీ విద్య అందిం చడం ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. బెంగాల్ విద్యాశాఖ మంత్రి కాంతిబిశ్వాస్ దేశవ్యాప్త అభ్యుదయ ప్రజాతంత్ర ఉపాధ్యాయ ఉద్యమ ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

***మరునటి రోజు (12.08.2000) జరిగిన సమావేశంలో నాటి ఎస్‌టిఎఫ్ఐ కన్వీనర్ డి.రామిరెడ్డి "స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా" (ఎస్‌టిఎఫ్ఐ) పేరిట దేశవ్యాప్త ఉపాధ్యాయ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.***

ఎస్‌టిఎఫ్ఐ తొలి అధ్యక్షులుగా కా॥అజిత్‌బాగ్ (పశ్చిమ బెంగాల్), ప్రధానకార్యదర్శిగా కా॥ దాచూరి రామిరెడ్డి ఎన్నికయ్యారు.

**25 ఏళ్ళ కాలంలో ఎస్‌టిఎఫ్ఐ ప్రయాణం :**

ఎస్‌టిఎఫ్ఐ స్థాపన జరిగిన 25 ఏళ్ళ కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా ర్యాలీలు, ఆందోళనలకు పిలుపు ఇచ్చింది. విద్యకు బడ్జెట్‌లో కేటాయింపు పెంచాలని, పెన్షన్ ప్రైవేటీకరణ బిల్లును రద్దు చేయాలని, సమ్మె హక్కును చట్ట బద్ధం చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, జాతీయ నూతన విద్యా విధానంలో ప్రభుత్వ విద్యారంగానికి వ్యతిరేకంగా ఉన్న అంశాలను రద్దు చేయాలని పిలుపు ఇచ్చింది. 2004 నుండి 2012 వరకు ప్రతి ఏటా సమ్మె హక్కు చట్టబద్ధం చేయాలని కోరుతూనే సిపిఎస్ రద్దుకు సమ్మెకు పిలుపునిచ్చింది. మహిళల సమస్యలపై ప్రత్యేకంగా సదస్సులు, ఉద్యమాలు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ రంగంలో జరుగుతున్న పరిణామాలతో బాటు ఆర్థిక, రాజకీయ పరిణామాలను

కూడా ఎప్పటికప్పుడు చర్చిస్తూ అనుబంధ ఉపాధ్యాయ సంఘాలకు దిశ నిర్దేశం చేసింది.

**యుటీయఫ్ పాత్ర :**

ఎస్‌టిఎఫ్ఐ స్థాపించిన నాటి నుండి జరిగిన అన్ని పిలుపులు, కార్యక్రమాలలో యుటియఫ్ కీలకపాత్ర పోషించింది. యుటియఫ్ సీనియర్ నాయకులు డి.రామిరెడ్డి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా, నాగటి నారాయణ జాతీయ ఉపాధ్యక్షునిగా సుదీర్ఘకాలం సేవలందించారు. ఎస్‌టిఎఫ్ఐ పిలుపులు, ఆందోళనల్లో పాల్గొనడమేగాక దానికనుగుణంగా యుటియఫ్ అనేక రాష్ట్ర వ్యాపిత ఉద్యమాలు నిర్మించింది. అంతేగాదు, 2005 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన తృతీయ మహాసభలు, 2022 మే నెలలో విజయవాడలో జరిగిన 8వ మహాసభలు ఘనంగా నిర్వహించింది. అంతేగాదు ఢిల్లీ ఫరీదా బాద్‌లో నిర్మించిన నూతన కార్యాలయానికి 18లక్షల రూపాయలు సేకరించి సమకూర్చింది.

**ఎస్‌టిఎఫ్ఐ మహాసభలు**

| | |
|---|---|
| 2000 ఆగష్టు 11-13 | ప్రథమ మహాసభలు-కలకత్తా |
| 2003 ఫిబ్రవరి 6-8 | ద్వితీయ మహాసభలు-పాల్‌ఘాట్,కేరళ |
| 2005 డిసెంబర్ 17-18 | తృతీయ మహాసభలు - హైదరాబాద్ |
| 2009 జనవరి 30 ఫిబ్రవరి -1 | 4వ మహాసభలు - హిస్సార్, హర్యానా |
| 2012 మే 17-19 | 5వ మహాసభలు - కన్యాకుమారి, తమిళనాడు |
| 2015 ఫిబ్రవరి 15-17 | 6వ మహాసభలు - గంగానగర్, రాజస్థాన్ |
| 2018 మే 4-6 | 7వ మహాసభలు - పూరి, ఒరిస్సా |
| 2022 మే 20-22 | 8వ మహాసభలు - విజయవాడ, ఆంధ్రప్రదేశ్ |

**ప్రారంభం కానున్న 9వ మహాసభలు :**

25 సం॥ల ఉద్యమ ప్రస్థానం పూర్తి చేసుకున్న నేపథ్యంలో 9వ ఆల్ ఇండియా మహాసభలు ఎస్‌టిఎఫ్ఐ స్థాపించిన కలకత్తాలోని రజతోత్సవ మహాసభలుగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మహాసభలు "ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం - రాజ్యాంగాన్ని రక్షించు కుందాం" నినాదంతో జరుగనున్నాయి. కలకత్తాలోని మహాజాతి సదన్‌లో విద్యా సదస్సుతో బాటు పలు అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు. కా॥ బృందాకారత్, వికాశ్ రంజన్ భట్టాచార్య, ప్రొ॥ మాలినీ భట్టాచార్య, ప్రొ॥ నందిని ముఖర్జీ వంటి ప్రముఖులు ఈ సదస్సుల్లో పాల్గొనున్నారు. దాదాపు 16 రాష్ట్రాలు, 26 ఉపాధ్యాయ సంఘాల నుండి 500మంది ప్రతినిధులు పాల్గొంటారు.


**మహాసభల్లో చర్చించనున్న అంశాలు :**

1. ఎన్.ఇ.పి.2020ని రద్దు చేసి, మతం, కులం, రంగు, లింగం మరియు ఇతర వివక్షలతో సంబంధం లేకుండా దేశంలోని అన్ని పాఠశాలలకు వెళ్లే పిల్లలకు "ఉచిత, తప్పనిసరి & నాణ్యమైన విద్య"ని నిర్ధారించే ఎన్.ఇ.పి.ని అమలు చేయాలి.
   (2) ఈ నూతన విద్యా విధానం శాస్త్రీయ స్వభావాన్ని ప్రోత్సహించాలి మరియు సమానత్వం, సమానత్వం మరియు లౌకికవాదం యొక్క రాజ్యాంగ మూలాలను కలిగి ఉండాలి.
   (3) ప్రాథమిక దశ వరకు బోధనా మాధ్యమం మాతృభాష మాత్రమే ఉండాలి.
2. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది, కాబట్టి విద్య యొక్క కేంద్రీకరణను నిలిపివేయాలి మరియు రాష్ట్రాలకు విద్యా చట్టాలను రూపొందించే అధికారం ఇవ్వాలి.
3. ఎన్.పి.ఎస్./యు.పి.ఎస్.ని రద్దు చేసి ఓపిఎస్‌ని అమలు చేయాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఏ. చట్టాన్ని రద్దు చేయండి.
4. బడ్జెట్‌ను పెంచడం విద్యా రంగం - జి.డి.పి.లో కనీసం 6%, కేంద్ర బడ్జెట్‌లో 10% మరియు రాష్ట్ర బడ్జెట్‌లో 30% విద్యా రంగంలో కేటాయించాలి.
5. ప్రభుత్వ పాఠశాలల విలీనం లేదా మూసివేతను నిలిపివేయాలి. ప్రజలు నివసించే ప్రాంతాల్లో కొత్త పాఠశాలలను తెరవాలి.
6. ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తి (టి.పి.ఆర్. (1) ప్రీ-ప్రైమరీ 1:10, ప్రైమరీ 1:20, మిడిల్ : 1:25, సెకండరీ 1:30, సీనియర్ సెకండరీ, 1:35 ఉండాలి.
7. ఆర్.టి.ఇ.ని బలోపేతం చేయాలి మరియు ప్రీ-ప్రైమరీ నుండి సీనియర్ సెకండరీ తరగతులకు అంటే 3 సం॥ల నుండి 18 సం॥ల వరకు విస్తరించాలి.
8. ఆధునిక భారతదేశపు ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి ఫుల్లే జ్ఞాపకార్థం మరియు గౌరవార్థం జనవరి 3ని "జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా ప్రకటించాలి.
9. ఆదాయపు పన్ను ప్రయోజనం కోసం డియర్‌నెస్ అలవెన్స్, హెచ్.ఆర్.ఏ., ఫిక్స్డ్ మెడికల్ అలవెన్స్, పిల్లల విద్య అలవెన్స్ వంటి అలవెన్సులను ఆదాయపు విభాగంలో లెక్కించకూడదు. ప్రామాణిక మినహాయింపు కనీసం రూ. 1 లక్ష ఉండాలి. 15 లక్షల ఆదాయం వరకు ఉండాలి, ఆదాయపు పన్ను ఉండ కూడదు, 20 లక్షల ఆదాయం వరకు 5%, 25 లక్షల వరకు 10%, 30 లక్షల వరకు ఆదాయంపై 15% ట్యాక్స్ ఉండాలి.
10. ఉపాధ్యాయుల జీత స్కేళ్లు దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు/సిబ్బంది లేదా కేంద్ర వేతన కమిషన్ కంటే తక్కువ కాకుండా సమానంగా ఉండాలి.

**ఆగష్టు 1 – ఫ్లాగ్ డే :**

9వ మహాసభల ప్రారంభానికి సూచికగా అన్ని ప్రాంతాలలో ఆగష్టు 1వ తేదీన ఎస్‌టిఎఫ్ఐ పతాకాలు ఆవిష్కరించాలని "సమ్మిళిత అభివృద్ధికి ప్రభుత్వ విద్య - ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ పరిరక్షణ" పేరుతో సదస్సులను నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులను అమలు చేస్తూ ఎస్‌టిఎఫ్ఐ మహాసభలు జయప్రదం చేయడం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన కర్తవ్యం మనపై ఉంది.

# పాఠ్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన సైన్సు, చరిత్ర మారవు



ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పాఠశాల పాఠ్యగ్రంథాల నుంచి సైన్సు, చరిత్రకు సంబంధించి పలు అంశాలను తొలగించింది. నిజానికి అవి అత్యంత ముఖ్యమైన అంశాలు. జీవ పరిణామాన్ని విజ్ఞాన శాస్త్ర సిలబస్‌లో లేకుండా చేయడం–తాము నమ్మే సృష్టి సిద్ధాంతాన్ని రాబోయే తరాలు నమ్ముతూ ఉండాలనుకోవడం నేటి కేంద్ర ప్రభుత్వ విధానం. అలాగే చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి మొత్తానికి మొత్తంగా మొఘలుల పాలనా కాలాన్ని తొలగించడం విద్వేష విధానానికి అనుగుణంగా చేసిందే! టిప్పు సుల్తాన్ దేశ భక్తిని మరుగు పరచడం కూడా అలాంటిదే!! ముస్లింలు, మైనార్టీలు, దళితులంటే వారికున్న ద్వేష భావాన్ని ప్రత్యక్షంగా చూపించడమే! పాఠ్యగ్రంథాల సిలబస్‌లు మార్చుకున్నంత మాత్రాన అసలు చరిత్ర మారదు కదా? చారిత్రక ఆనవాళ్ళు తుడిచి పెట్టుకుపోవు కదా? ఆర్కియాలజీ విభాగం వారి రిపోర్టులూ, ప్రపంచ వ్యాప్తంగా వందల మంది చరిత్రకారు లు రాసిన చరిత్ర గ్రంథాలు మాట్లాడుతూనే ఉంటాయి కదా? ఆయా విషయాల మీద వాస్తవికతకు అద్దం పడుతూ వెలువడిన సినిమాలు, నాటకాలు, ఇతర సృజనాత్మక రచనలు నేటి ప్రభుత్వపు వక్రీకరణ, ప్రచారాల్ని బట్టబయలు చేస్తూనే ఉంటాయి కదా?



డా॥ దేవరాజు మహారాజు
బయాలజీ ప్రొఫెసర్
కవిరాజు త్రిపురనేని
జాతీయ పురస్కార తొలి గ్రహీత

మొఘలుల చరిత్ర ఏదో కొద్ది కాలానిది కాదు. ఈ నేల మీద పరిపాలన సాగిస్తూ, సుమారు నాలుగు శతాబ్దాల పాటు ఇక్కడే పాతుకుపోయింది. అంతే కాదు, ఈ దేశంలో అంతర్భాగమై పోయింది. మొఘలుల తర్వాత వచ్చిన బ్రిటీషు వారు ఈ దేశాన్ని దోచుకుపోయారు. దోచుకున్నది తీసుకుపోయి బ్రిటన్‌లో పెట్టుకు న్నారు. ఉదాహరణకు మన ప్రాంతం నుండి తీసుకుపోయిన కోహినూర్ వజ్రం. బ్రిటిష్ రాణి కిరీటంలో ధగధగా మెరిసింది కదా? మరి మొఘలులు ఎత్తుకు పోయింది ఏమిటి? దోచుకుంటే అది వారెక్కడికి తీసుకుపోయారు?– అని భావి తరాల పౌరులు ప్రశ్నలు సంధించరా? మొట్టమొదట దేశంలోకి ప్రవేశించిన బాబర్ తప్ప, మిగిలిన మొఘల్ చక్రవర్తులందరూ ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి ఇక్కడే కన్నుమూశారు కదా? ఈ దేశపు మట్టిలో మట్టయి పోయారు. భారతీయ జన జీవితంలో కలిసిపోయారు.

సాధారణ శకానికి పూర్వం ఎప్పుడో అశోక చక్రవర్తి పరిపాలించిన సువిశాలమైన భూభాగాన్ని మళ్ళీ మొఘలులు ఆక్రమించి సుస్థిరపరిచారు. ఇతర చొరబాటుదారులు దేశంలో చొరబడకుండా అడ్డుకుంటూ శత్రు దుర్భేద్యంగా నిలబడ్డారు. శతాబ్దాలు గడిచి పోతున్నా ప్రపంచ పర్యాటకులు మొఘలుల కట్టడాలను చూడడానికి విపరీతంగా వస్తున్నారు కదా? తాజ్‌మహల్, లాల్ ఖిల్లా, హుమాయూన్ సమాధి, ఆగ్రా కోట, బులండ్ దర్వాజు వంటివన్నీ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ స్థాపాలుగా గుర్తింపు పొందాయి కదా? కాదంటారా? రోజూ వేల మంది సందర్శకులకు ఆ కట్టడాల నేపథ్యం తెలియనీయకుండా జాగ్రత్త పడతారా? అక్బరు, షాజహాన్ పేర్లు బయటికి రానీయకుండా బిజెపి పాలనలో మోడీ చక్రవర్తి అవి కట్టించాడని చెప్పుకుంటారా? చెప్పుకున్నా చెప్పుకుంటారు. ఆశ్చర్య పడాల్సింది ఏమీ లేదు. వారి అబద్ధపు ప్రచారాలు, ఆర్భాటాలు ఎంత దిగజారుడు స్థాయిలో ఉంటున్నాయో రోజూ చూస్తూనే ఉన్నాం కదా? ఇక, తామే ఎల్లకాలమూ అధికారంలో ఉంటామన్న భ్రమలో నేటి ప్రభుత్వ పెద్దలు ఉన్నట్టుంది. కాల ప్రవాహంలో మార్పు సహజం అని గ్రహించలేక పోతున్నారు. గతంలో హిట్లర్ కూడా ఇలాగే మార్పులు చేయించాడు. మరి ఎల్లకాలమూ అధికారంలో ఉండలేక పోయాడు కదా!

ఇక సైన్సు పాఠ్యగ్రంథాల నుండి జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం గురించి చూద్దాం. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ తప్పక తెలుసుకోవాల్సిన అంశం– జీవ పరిణామం. ఇది ఏ ఒక్క దేశానికో సంబంధించిన విషయం కాదు. కేవలం జీవశాస్త్రం అభ్యసించే విద్యార్థులు మాత్రమే చదువుకునేది కూడా కాదు. ప్రపంచ పౌరులందరూ అధ్యయనం చేయాల్సిన విషయం. అర్థం చేసుకోవాల్సిన విషయం. చదువు లేని వారు సైతం చదువుకున్న వారిని అడిగి, సారాంశం తెలుసు కోవాల్సిన విషయం. కొన్ని లక్షల ఏళ్ళ పాటు కొనసాగిన మానవుడి తొలి దశలు ఏవో, అవి ఎంతెంతగా సంఘర్షిస్తూ వచ్చాయో–వాతావరణ పరిస్థితులను ఎలా ఎదుర్కుంటూ వచ్చాయో–ఎప్పటికప్పుడు కొత్త విషయాలు అవగతం చేసుకుంటూ, ఎదుగుతూ, పరిణామం చెందుతూ ఇప్పటి ఈ స్థితికి ఎలా చేరుకున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది! ఏక కణ జీవుల నుండి, బహు కణ జీవుల నుండి, వెన్నెముక లేని జంతువుల్లో జరిగిన జీవ పరిణామం–తొలి దశ అయితే అందులో నుండి వెన్నెముక గల జీవులు–చేపలు, ఉభయచరాలు – సరీసృపాలు, పక్షులు–ఆ తర్వాత హొమినిడికి చెందిన వానరాలు, అందులో నుండి తొలి మానవ దశలు రావడం మలి దశ.

ఒకానొక కాలంలో ఎన్నో తొలి మానవ దశలు కలిసి, ఏక కాలంలో ఈ నేల మీద సంచరించాయి. ఆహారం కోసం పోటీపడి కొట్లాడుకున్నాయి. అలా ఆ ఘర్షణల్లో తెలివైన జాతి–"హొమో సేపియన్" గెలుస్తూ, తన జాతిని కొనసాగించుకుంటూ వచ్చింది. మిగిలిన జాతులన్నీ క్రమంగా అంతరించిపోయాయి. "హొమో"–




కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి కా॥ **వి.ఎస్.అచ్యుతానందన్**కు అశేష సంఖ్యలో ప్రజలు, అభిమానులు అంతిమ వీడ్కోలు పలికారు. గుండెల నిండా ఆ యోధుడి స్ఫూర్తిని నింపుకుని, పిడికిళ్లు పైకెత్తి అభివాదం చేసారు. "జోహార్... వివిఎస్..." అంటూ అంతిమయాత్ర పొడవునా నినాదాలు చేస్తూ, నివాళ్లు అర్పించారు. వర్షంలో సైతం వేలాదిమంది ప్రజలు బారులు తీరి, ఆయన భౌతికకాయాన్ని దర్శించారు. తమ జీవితాల నిండా తన పోరాటాలతో, సేవలతో పెనవేసుకుపోయిన శతాధిక ప్రజా నాయకుడికి కేరళ రాష్ట్రం యావత్తూ శోకతప్త హృదయంతో **'యోధుడా.. లాల్ సలాం!** అంటూ తుది వీడ్కోలు పలికింది.

అనేది మానవ జాతికి సంబంధించిన "జీనస్". "సేపియన్"–అనేది స్పీసిస్. "సేపియన్" అంటే వివేకం గలది అని అర్థం. సేపియన్‌గా ఈ భూమి మీద బతకుతున్నందుకు ప్రతి ఒక్కరూ తమ వివేచనను ఉపయోగిస్తూ ఉండాలి! అందువల్ల ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ ఏ మూలలో ఉన్న మానవుడైనా, అతను "హొమో సేపియనే"– అంటే, మనుషులంతా ఒక్కటే అని కదా అర్థం. ఆ రకంగా ప్రతి మనిషీ విశ్వ మానవుడే! అనాగరికతను వదిలేస్తూ మనిషి నాగరికుడిగా ఎలా తయారయ్యాడో, మనిషి కేంద్రంగా అతను ఆధునిక, అత్యాధునిక యుగాలను ఎలా నిర్మించుకుంటూ వచ్చాడో తెలుసుకోవాలంటే తప్పదు ప్రతి ఒక్కరూ జీవ పరిణామ శాస్త్రం చదువుకోవాల్సిందే!

దైవ విశ్వాసంలో నిండా మునిగి, ఆత్మ, పరమాత్మ, పునర్జన్మ లాంటి అంధ విశ్వాసాల్లోనే జీవన సత్యం ఉందనుకునే వారికి జీవ పరిణామం అక్కర లేదు–అసత్యాలను పూర్తిగా నమ్ముతూ, నిజాలకు రుజువులడిగే అతి తెలివిగాళ్ళకు జీవ పరిణామ శాస్త్రం అక్కర లేదు. ఆత్మ విశ్వాసాన్ని తొక్కిపెట్టి, మూఢ విశ్వాసానికి భజనలు చేసే వారికి అవును జీవపరిణామం అక్కర లేదు.

జీవపరిణామ శాస్త్రం హేతువాదానికి మూలం! మానవ వాదానికి మూలం! స్వేచ్ఛాలోచనకు మూలం! విశ్వదృష్టికి మూలం! జీవ పరిణామమంటే చీకటి లోంచి వెలుగులోకి చేసిన ప్రయాణం! అజ్ఞానం లోంచి జ్ఞానంలోకి చేసిన ప్రయాణం! మనిషి, మనిషి విలువను తెలుసుకోవడానికే మానవ జీవ పరిణామం గురించి తెలుసుకోవాలి!

మరి వీటిలో ఏ ఒక్కటి గుర్తించలేని వారు, భరించలేని వారు ప్రస్తుతం అధికారంలో ఉన్నారు కాబట్టి, వారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాబోయే తరాల్ని శాస్త్రీయ దృష్టి నుండి నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారు.

ఏ ప్రభుత్వమైనా ముఖ్యంగా చేయాల్సినవి రెండు పనులు. 1. విద్య 2. వైద్యం–దేశ ప్రజలకు బాధ్యతతో అందించాలి! వైద్యం సమకాలీన సమాజంలో బతికి ఉన్న పౌరులకు మాత్రమే పని కొస్తుంది. కానీ, విద్య–రాగల భవిష్యత్ తరాలకు కూడా అందుతూ ఉండేది. సరైన విద్య అందించకుండా ఒక తరాన్ని తయారు చేస్తే, దాని ప్రభావం రాబోయే ఎన్నో తరాల మీద పడుతుంది. ఆలోచించి చూడండి–వైద్యం కన్నా విద్య ఎంత ముఖ్యమైందో.

వైద్యం చాలా అవసరమే. దేశ పౌరులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తరాలు ఆరోగ్యంగా పుడతాయి. నిజమే! కానీ, అధిక సంఖ్యలో అజ్ఞానులు పుట్టినందువల్ల దేశానికి ఏం లాభం? సమాజ గతిని మార్చే జ్ఞానులు కొంతమందైనా తయారు కావాలి కదా? అందుకే ప్రభుత్వాలు హేతుబద్ధమైన విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. మనకు నిత్య జీవితంలో అందుబాటులోకి వస్తున్న అనేకానేక వైజ్ఞానిక పరికరాలు ప్రజా జీవనం నుండి ఏ కొద్ది మంది శాస్త్రజ్ఞులో కనుగొన్నవి. మరి కొద్ది మంది సాంకేతిక నిపుణులు తయారు చేస్తున్నవీను! అత్యధిక ప్రపంచ జనాభా వాటిని సుఖంగా, సులభంగా వాడుకుంటోంది కదా?

సమాజ గతిని మార్చగల శక్తి సామర్థ్యాలు ఎప్పుడైనా సమాజంలో ఏ కొద్ది మందికో ఉంటాయి. ఆ కొద్ది మంది తయారు కావడానికి ప్రభుత్వాలు అన్ని అవకాశాలు కల్పించాలి. అంతేగాని, మెదళ్ళు కత్తిరించి, రెక్కలు కత్తిరించి మాటను కత్తిరించి, ఆలోచనను కత్తిరించి ప్రభుత్వం వివేకవంతుల్ని తయారు చేయలేదు. పాఠ్య పుస్తకాల్లోంచి అవసరమైన విషయాలు తొలగించడమంటే, నిజాల్ని తొక్కి పెట్టడమే. సమాజాన్ని నిస్సత్తుగా మార్చడమే. యువత జ్ఞాన సంపన్నులై ఎక్కడ ప్రశ్నలు సంధిస్తారోనని ఒక రకంగా ప్రస్తుత ప్రభుత్వం భయపడుతున్నట్టుగా ఉంది. నిజాల్ని దాచిపెట్టి తమ హిందుత్వ ఎజెండాను తెచ్చి, సృష్టి సిద్ధాంతాన్ని బాలబాలికల మెదళ్ళలో కూర్చి, రాజ్యాంగాన్ని పక్కకు తోసి, మను స్మృతిని వాడుకలోకి తేవాలన్నది ఆరెస్సెస్ బిజెపిల ఉద్దేశం. ఆ దిశలో వాళ్ళు మొదటి నుండి పని చేస్తున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు కాళ్ళ బేరానికి రావడం వాళ్ళకు అలవాటు. బ్రిటీష్ వారికి క్షమాపణలు చెప్పి స్వాతంత్రోద్యమంలో ఆనాటి యువతీ యువకులు పాల్గొనకుండా అడ్డుకున్నది వీరే. నెహ్రూ ప్రభుత్వంలో హోం మంత్రి సర్దార్ పటేల్ ఆరెస్సెస్‌ను నిషేధిస్తే క్షమాపణలు చెప్పి బయట పడింది వీరే. తమ కార్యకర్తల్ని విడిపించుకోవడానికి ఇందిరా గాంధీ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పి నాటి ఎమర్జెన్సీని బలపరి చింది వీరే. ఇప్పుడు మళ్ళీ వారే అప్పటి ఎమర్జెన్సీని విమర్శిస్తున్నారు– నిజాయితీ లేదు. నిబద్ధత లేదు. నిజాలు మాట్లాడరు. అక్రమ మార్గాల్లో ఎన్నికై వస్తారు. బలం లేకపోయినా, రెండు ఊతకర్రల్ని చంకనేసుకుని కుంటుతారు. పని శూన్యం. ప్రచారం అమోఘం!!

మొఘలులు ముస్లింలు గనక, ఈ దేశంలోని హిందువులంతా వారిని ద్వేషించాలన్నది అధికారంలో ఉన్న అతిపెద్ద రాజకీయ పార్టీ భావిస్తోంది. ఆ 'భావన' దేశ ప్రజల్లో కలగడానికి ఎన్ని మారణ కాండలైనా జరిపిస్తుంది. మహిళల్ని నగ్నంగా వీధుల్లో తిప్పినా బాధపడదు. ఇ.డి, సి.బి.ఐ, కోర్టులు వంటి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి వాటితో ఊడిగం చేయించుకుంటున్న విధంగానే, ఇప్పుడు ఎన్.సి.ఇ.ఆర్.టి ని కూడా మార్చుకుంటోందని ఈ దేశ పౌరులు ఆందోళన పడుతున్నారు. కార్యాచరణకు సిద్ధపడుతున్నారు.




ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో, రాష్ట్రాలలో మాతృ భాషలు చారిత్రాత్మక అవసరంగా వచ్చినవి. అవగాహన పెంచి, ఐక్యతకు, సమాజ అభివృద్ధికి దోహదపడే మాతృ భాషలను పూర్తిగా నిర్లక్ష్యం చేసే విధానాలు రకరకాల రూపాలలో నేడు వచ్చాయి.

ప్రపంచమంతటా ఎన్నో ప్రామాణికమైన పరి శోధనలతో ఒక విషయం స్పష్టమైనది. పసిప్రాయంతో మొదట 5,6 సంవత్సరాలు పాఠశాల విద్యల్లో విద్యార్థికి తల్లిదండ్రుల తోను, చుట్టూ సమాజంతో ఏ భాషతో సంబంధం ఉంటుందో అదే భాషలో విద్యాబోధన జరిగినపుడే విషయాలను గ్రహించగలరని, మేధస్సుకు పదును పెట్టగలరని, సృజనాత్మకశక్తిని పెంచుకోగలరని, మౌలికమైన అంశాలు బాగా గుర్తుంటాయని అనేక పరిశోధనలు రుజువు చేసాయి. అందుకే మాతృభాషలకు ప్రాముఖ్యం ఉంది.



కె.విజయగౌరి
యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

దాదాపు 68 సంవత్సరాల క్రితం 1952లో నేటి బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్‌గా ఉన్నరోజుల్లో తమపై ఉర్దూ భాష రుద్దిన పాలకులకు వ్యతిరేకంగా ఆదేశంలోనే బెంగాలీలు నిర్వహించిన భాషా ఉద్యమం చారిత్రాత్మక మైనది. మాతృభాషలకు, ప్రాంతీయ భాషలకు అనుకూలంగా నిర్వహించిన నాటి ప్రదర్శనపై తూర్పు పాకిస్తాన్ పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు చనిపోయారు. ఈ ఘటన జరిగిన తరువాత యునెస్కో జోక్యం చేసుకుని ప్రపంచ మాతృభాషలకు రక్షణ కల్పించాలని ప్రకటించింది. చాలా దేశాలలో మాతృభాషలతో పాటు స్థానిక భాషలు అధికంగా ఉన్నాయి. ఆ భాషలకు అధికారిక లిపిలు కూడా సమకూర్చుకున్నాయి. చరిత్రలో ఒక మంచి అనుభవం ఇజ్రాయల్ దేశం చెప్పింది. క్రీ.శ. 72లో ప్రపంచ మంతా చెదిరి పోయిన ఇజ్రాయిలీలు సుమారు 1876 సంవత్సరము తర్వాత ఇజ్రాయిల్ దేశం స్థాపించుకున్నారు. వారి మాతృభాష హీబ్రూ"లోనే' విద్యాబోధన జరుగుతుంది. మాతృ భాషలతో పాటు స్థానిక భాషలు మాట్లాడే ప్రాంతాలు తెగలు ఉన్నాయి.

**మాతృభాషలకు, స్థానిక భాషలకు పెను సవాళ్లు:**

ఐక్యరాజ్య సమితి వేగంగా అంతరిస్తున్న 200 భాషలను గుర్తించింది, అందులో తెలుగు, మరిన్ని స్థానిక భాషలు ఉండటం బాధాకరం. తెలుగు ఆధునిక రూపం తీసుకుని గట్టిగా వందేళ్లు కూడా కాలేదు. 1986 రాజీవ్ గాంధీ నూతన విద్యావిధానం, ఇంగ్లీషు మీడియం ప్రవేశం అధికం కావడం, 1991 తరువాత నూతన ఆర్థిక విధానాల ప్రభావం మాతృభాషలపై పడింది.

ఆ విధానాలలో భాగంగా కార్పరేట్ విద్యాసంస్థలకు అనుగుణం గా ఆంగ్ల మీడియం ప్రోత్సహించడం మొదలు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ లో విద్యాబోధన ఆంగ్లంలో జరగాలా? మాతృభాషలు, స్థానిక భాషలలో జరగాలా? అనే చర్చ తీవ్రంగా జరిగింది. ప్రజలు మాతృ భాష బోధనను కోరుకున్నా, పక్కదారి పట్టించే విధంగా ఆంగ్లాన్ని ప్రచారంలోనికి పాలకులు తీసుకొచ్చారు. కనుకనే నేడు మాతృ భాషలు, స్థానిక భాషలు సంక్షోభంలో పడ్డాయి. ప్రపంచంలో ఏదేశం లో లేని పాశ్చాత్య భాషను మన దేశానికి దిగుమతి చేసి మరిన్ని సమస్యలకు కారణం అయింది. ప్రస్తుత పరిస్థితులలో నూతన విద్యావిధానం అమలుకు పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా ఆంగ్ల మాధ్యమం, సిబిఎస్ఇ సిలబస్ లను ప్రవేశ పెట్టింది. గిరిజన తెగలు మాట్లాడుకునే భాషలను నిర్లక్ష్యం చేస్తున్నది. ఆంధ్రరాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో ఈ సమస్య తీవ్రమైంది.

**మాతృభాషలోనే చదువుకోవడానికి 5 ప్రధాన కారణాలు:**

1. ఒక జాతి, ప్రాంతం సర్వతో ముఖాభివృధికి మాతృ భాషలు చాలా కీలకం. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ లాంటి వివిధ కులాలు, జాతులు, ఆర్థిక తారతమ్యాలు, ఎక్కువ మంది నిరక్షరాస్యులు, పేదలు, వివిధ వెనుక బడిన ప్రాంతాలు ఉన్నత దశకు చేరాలంటే మాతృభాషలో విద్యాబోధన మరింత అవసరం.
2. మాతృభాషలో విద్యాబోధన సులభం, సహజం, వనరులు ఎక్కువ, ఖర్చు తక్కువ, స్వేచ్ఛగా భావాలను, అభిప్రాయాలను పంచు కోవచ్చు. ఉమ్మడి అభిప్రాయా లకు విలువనిస్తుంది.
3. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువ. భాష గుత్తాధిపత్యాన్ని నిలువరించవచ్చు.
4. జాతుల స్వేచ్ఛను, ఆ ప్రాంతపు ఐక్యతను కాపాడవచ్చు.
5. సామాజిక ఐక్యత పెంపొందించబడుతుంది.

భాషా వినియోగం, వికాసం గురించి రాజ్యాంగంలో 344 నుంచి 347 వరకు గల అధికరణాలు మాతృభాషల రక్షణ, వినియోగం, సామాజిక అవసరం గురించి తెలియచేశాయి. కాని నేడు రాజ్యాంగంలో అధికరణలకు భిన్నంగా ఆంగ్ల మాధ్యమ బోధన తీసుకొచ్చారు. దాని స్వభావం లోనే సామాజిక విభజన ఉంది. ఇది జాతీయ సమైక్యత స్ఫూర్తికి విరుద్ధం. ఈ క్రమంలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో స్థానిక మాతృభాషలను నిర్లక్ష్యం చేయడం వలన ఆ ప్రాంత విద్యార్థులు చదువులకు మారం అవుతున్నారు.

**గిరిజన ప్రాంతాలలో మాతృ భాషలో బోధన అత్యంత కీలకమైనది**

అక్షరాస్యతలో బాగా వెనుకబడినవి గిరిజన ప్రాంతాలే. ఆది వాసుల జీవన విధానం ఉచ్ఛస్థాయికి రావాలంటే విద్య చాలా కీలకం అటువంటి విద్య అందివ్వడంలో పాలకుల వైఫల్యాలు కోకొల్లలు. గిరిజన పిల్లల చదువుల్లో మనమే లాస్ట్. ఇప్పటికైనా "మేల్కొనకపోతే లిటరసీ రేటు పడిపోతుంది. రాజ్యాంగంలో షెడ్యూల్ తెగలకు

# ఉద్యోగ,ఉపాధ్యాయులకు పి.ఆర్.సి., ఆర్థికబకాయిలు చెల్లించాలి

**- పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి**



ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పి.ఆర్.సి. అమలు చేయాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని, డి.ఎ.లు మంజూరు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని జూలై 23న ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ కె.విజయానంద గారికి పి.డి.ఎఫ్.ఎం.ఎల్.సి. బొర్రా గోపి మూర్తి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 11వ పి.ఆర్.సి. 2023 జూన్ 30వ తేదీతో పూర్తి అయ్యింది.

12వ పి.ఆర్.సి.2023 జులై 1వ తేదీ నుండి అమలు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ రెండు సంవత్సరముల కాలం వృధా అయ్యింది. కావున ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఈ క్రింది సమస్యలు పరిష్కారం కొరకు కోరుచున్నాను.

1) 12వ పి.ఆర్.సి.కమిషన్ ను నియమించి, ఐ.ఆర్.ను ప్రకటించాలి.
2) పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలి.
3) ఆర్థిక బకాయిలు
- 11వ పి.ఆర్.సి. అరియర్‌లు
- సరెండర్ లీవులు మంజూరు
- పెన్షనరీ బెనిఫిట్స్ బకాయిలు మొదలగు ఆర్థికబకాయలు చెల్లించాలి.
4) 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు మెమో నం.57 అమలు చేయాలి.
5) పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ ను రీస్టోర్ చేయాలి.
6) మండల /జిల్లా పరిషత్‌ఉ ద్యోగ, ఉపాధ్యాయుల కారుణ్య నియామకాల తీవ్ర జాప్యాన్ని నివారించి నియామకాలు జరపాలి.
7) డీఎస్సీ 2025 కంటే ముందు అంతర్ జిల్లా బదిలీలకు అవకాశం కల్పించాలి.

మొదలగు సమస్యలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోనవలెనని సి.ఎస్.నుహాకోరారు.

ప్రత్యేకమైన రక్షణలు, సదుపాయాలు కల్పించబడ్డాయి. 5వ షెడ్యూల్ ద్వారా గిరిజన ప్రాంతాల పరిపాలన గవర్నరకు ప్రత్యేక భాధ్యత నిచ్చింది. 275(1) ప్రకారం షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికై ప్రత్యేక నోడల్ ప్యాకేజీలు ఇవ్వాల్సి ఉంది. రాజ్యాంగంలో పొందు పరచ బడిన గిరిజనుల హక్కులను కాపాడటం వంటి అంశాలు నిర్లక్ష్యం కాబడుతున్నాయి. ఇటువంటి ప్రాంతాలలో మాతృభాష (స్థానికభాష) లో విద్యాబోధనకు ప్రాధాన్యతనిస్తే గిరిజన పిల్లలు విద్యకు మరింత చేరువ అవుతారు. చదువు కోసం తపన పడుతున్న గిరిజన ప్రాంతాలలో స్థానిక భాషలు, లిపి, మాతృ భాషలను మరింత విస్తృత పరచాలి. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్‌లో మాతృ భాషలో విద్యాబోధన కాకుండా ఆంగ్ల భాషకు పరిమితం చేయడంపై గిరిజన ప్రాంతాలలో ఎటు వంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.


**విద్యారంగంలో సంస్కరణలే మాతృ భాషల నిర్వీర్యం:**

పెద్ద మార్కెట్ కోసం కార్పోరేట్ సంస్థలకు లాభాలను, చేకూర్చే క్రమంలో విద్యారంగంలో వచ్చిన సంస్కరణలు మాతృభాషలను మింగేస్తున్నాయి. ఆన్‌లైన్ విద్య, డిజిటల్ విద్యను పూర్తిగా ప్రోత్సహించే క్రమంలో ఆంగ్ల విద్యను చొప్పించారు. దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమలులోనికి వచ్చినప్పటి నుండి పెట్టుబడి దారులకు, కార్పోరేట్ సంస్థలకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు వచ్చాయి. అంతర్జాతీయంగా ఒక అంచనా ప్రకారం ఏటా 13 ట్రిలియన్ డాలర్ల విద్యా వ్యాపారం జరుగుతున్నది. సాంప్రదాయ విద్యా వ్యవస్థను దెబ్బతీయడం కోసం ఆంగ్ల విద్యా బోధన ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో మాతృభాషలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడబోతుంది.

2017 మార్చి 31న శాసన మండలిలో బోధనా మాధ్యమంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లం నేర్చుకోవడం ముఖ్యం అయితే ఆంగ్లం నేర్పాలి, ఆంగ్ల మాధ్యమాన్ని ఎందుకు ప్రవేశపెట్టాలి? 1980 నుండీ మాతృ భాషలపై దాడి ప్రారంభం అయింది. ప్రపంచ దేశాలలో, ఆయా రాష్ట్రాలలో ఇప్పటికీ మాతృభాషలోనే బోధన జరుగుతున్నపుడు మంచి ఫలితాలను కూడా చూస్తున్నపుడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఆంగ్లంలో బోధన అంశాన్ని ఎందుకు ప్రోత్సహిస్తున్నారు? అనేదే ఇప్పుడు చర్చనీయాంశం. మాతృభాషలో బోధిస్తే గణితం, సామాజిక ప్రకృతి శాస్త్రాలు విద్యార్థికి బాగా అర్థం అవుతాయనే అంశం బలమైనది, శాస్త్రీయమైనది. ఇది ప్రపంచ వ్యాపిత సత్యం. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా మాతృ భాష బోధనపై వారి వైఖరిని ప్రకటించారు. కోట్లు ఇచ్చినా మా రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి) అమలు చేయము, మాతృభాష బోధనా విధానాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రకటించారు. విద్యారంగంలో వాస్తవ అభివృద్ధి కోసం వారి వైఖరిని ప్రకటించడం హర్షనీయం. మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత రాజ్యాంగం నిర్దేశించిన ఆర్టికల్స్ ను, కొఠారి కమిషన్ సిఫారసులను, విద్య హక్కు చట్టాలను పూర్తిగా విస్మరిస్తున్నట్లే. మాతృభాషా మాధ్యమం కోసం గొప్ప ఉద్యమం జరగాలి. కనుకనే మాతృభాష, సంస్కృతి, లిపి, విద్య వంటి అంశాల ప్రాధాన్యతను గుర్తించే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరమైన భాషా హక్కులకు భంగం కలగకుండా, భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

# మానవుడే మహనీయుడు


ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా




దశరథ్ మాంఝీ ఆయన ఒక పార్టీ పెద్దనో, కులపెద్దనో, మతపెద్దనో లేక ఎవరికో వారసుడో కాదు బీహార్ రాష్ట్రంలో గెహ్లార్ అనే కుగ్రామంలో 1934లో జన్మించిన సామాన్యుడు. గెహ్లార్ బీహార్ రాజధాని పాట్నాకు దాదాపు 100 కి.మీ. దూరాన ఉన్న ఓ పల్లె. బయటి ప్రపంచానికి ఆ గ్రామానికి ఓ కొండ అడ్డంగా ఉండేది. గెహ్లార్ వాసులు నిత్యం బయటికి రావాలన్నా, వైద్యానికైనా కొండ చుట్టూ 32 కిలో మీటర్లు ప్రదక్షిణ చేయాల్సిందే. మాంఝీ ఒక వెనుకబడ్డ కులంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టిన ఒక నిరుపేద రోజువారీ కూలీ. ధనబాద్ బొగ్గు గనుల్లో బాల్యం నుండి పనిలో చేరటం జరిగింది. స్వగ్రామంలో ఫల్గుణి దేవితో వివాహం అయింది. కొండ అవతలి వేపున ఉన్న క్వారీలో పనికి చేరగా మధ్యాహ్న సమయంలో భార్య ఫల్గుణి దేవి భోజనం తీసుకొచ్చేది. ఒకరోజు భార్య భోజనం తెస్తున్నప్పుడు కొండ మీద నుండి జారి పడి గాయాలయ్యాయి. ఆలశ్యంగా వచ్చిన భార్యను కొట్టాలన్న కోపంతో వచ్చిన దశరథ్ మాంఝీ ఆమె పరిస్థితి చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. నా జీవితం మొత్తం కరిగిపోయినా సరే ఈ కొండను తవ్వి రోడ్డు పోస్తాను అంటూ సంకల్పం పట్టాడు. అందు కోసం తన వద్ద ఉన్న గొర్రెలను అమ్మి సమ్మెట, ఉలి, గునపాన్ని కొన్నాడు. ఈ పనిముట్లతో కొండపైకెక్కి కొండను త్రవ్వటం మొదలు పెట్టాడు. కొండను తవ్వుతున్న అతడ్ని చూసి పిచ్చోడని గ్రామస్తులు హేళన చేశారు. నవ్వుకున్నారు. కొండను తవ్వే పనిలో పడి క్వారీ పని కూడా మానెయ్యటం తో కుటుంబం తరచుగా పస్తులతో పడుకునేది. మాంఝీ భార్య ఫల్గుణి అనారోగ్యం పాలయ్యింది. దూరంగా ఉండే డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్లలేక పోవటంతో అతని భార్య ఫల్గుణి కన్నుమూసింది. భార్య పోవటం తో మాంఝీలో పట్టుదల, కసి మరింత పెరిగాయి. 1960లో మొదలుపెట్టిన పని పదేళ్ళలో కొండను చీల్చే దాకా అతను విశ్రమించ లేదు. అప్పటి దాకా నవ్విన గ్రామస్తులు కొండ మధ్యలో చీలికను చూసి నివ్వెరపోయారు. మరికొందరు కొండను తవ్వేందుకు ముందుకు రావటం మంచి పరిణామం. 1982లో అంటే సరిగ్గా 22 యేళ్ళ తర్వాత సమ్మెట, ఉలి, గునపంతో కొండను పిండి చేశాడు. 360 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పుతో కొండను చీల్చి దారి ఏర్పాటు చేశాడు. ఇపుడు ఆ గ్రామంలో వాళ్ళు ఆసుపత్రులకు, బడులకు వెళ్లాలంటే కేవలం 5 కిలో మీటర్లు నడిస్తే సరిపోయేలా చక్కటి మార్గం చూపించాడు. ఇలా పుట్టిన గడ్డకే కాకుండా, రాష్ట్రానికే కాక, దేశానికే ఆదర్శం అయ్యాడు. ప్రజల గోడు పట్టించుకోని ప్రభుత్వాలకు, పెద్దలకు అంకుశంలాగా నిలిచాడు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 22 సం॥లు తన చేతి పనిముట్లతో కొండని తొలిచి రోడ్డును పరచిన దృఢ సంకల్పం ఆయనది.

దశరథ్ మాన్జీని "మౌంటైన్ మ్యాన్"గా పిలుచుకున్నారు. వారి ఘనత దిన పత్రికలలో రావటంతో ప్రభుత్వం ఇంటిని కట్టుకునేందుకు భూమిని ఇచ్చింది. ఆసుపత్రి కోసం తిరిగి అదే భూమిని ప్రభుత్వానికే దానంగా ఇచ్చేశాడు మాంఝీ. 2006లో బీహార్ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేసినా అటవీశాఖ అడ్డంకులు సృష్టించటంతో అవార్డును అందుకోలేకపోయారు మాంఝీ. ఐదు నిముషాలు నా కుర్చీలో కూర్చోండి అంటూ బీహార్ ముఖ్యమంత్రి మాంఝీని సిఎం కుర్చీ ఇచ్చి గౌరవించటం గర్వించదగ్గ విషయం. ఆయన గౌరవార్థం భారత ప్రభుత్వం స్టాంప్‌ను కూడా విడుదల చేయటం గర్వించే విషయం. వీరి కథతో అనేక షార్ట్ ఫిల్మ్‌లు, డాక్యుమెంటరీలు, తర్వాత మాంజి పేరుతో ఒక సినిమా కూడా నిర్మితం కావటం గొప్ప విషయాలు. కొండను పిండి చేసిన మాంఝీ. క్యాన్సర్‌ను జయించలేకపోయాడు, 2007లో కన్ను మూశాడు. ప్రభుత్వం గౌరవ లాంచనాలతో ఆఖరి వీడుకోలు పలికింది.

"సాధన చేయుమురా నరుడా సాధ్యము కానిది లేదురా" అన్న సినీ కవి మాటలు అక్షర లక్షలు.



# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 28 సం॥ల సర్వీస్ పూర్తి చేసారు. రెండు సంవత్సరములలో ఉద్యోగ విరమణ చేయవలసి ఉంది. ఆయన ఇప్పుడు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటే 5 సం॥ల సర్వీస్ వెయిటేజ్ ఇస్తారా?

**– జాన్ బాబు,** గుంటూరు

**జవాబు** : ఇవ్వరు. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న సందర్భంలో ఇంకా మిగిలి ఉన్న సర్వీస్ గరిష్టంగా 5 సం॥లు వెయిటేజ్ ఇస్తారు. ఆయనకు ఇంకా రెండు సం॥ల సర్వీసు మాత్రమే ఉన్నందున రెండు సంవత్సరముల వెయిటేజ్ ఇస్తారు.

**ప్రశ్న** : నేను 24 సం॥ల స్కేలు తీసుకుని ఇటీవల పదోన్నతి పొందాను. పదోన్నతి పోస్టులో జూన్ 18న విధులలో చేరాను. క్రింది కేడర్‌లో నా ఇంక్రిమెంట్ జూలైగా యున్నది. నేను ఎలా ఫిక్సేషన్ చేయించుకోవాలి? ఏ తేదీకి ఆప్షన్ ఇస్తే లాభదాయకం?

**– ఎన్.రామకోటేశ్వరరావు,** కాకినాడ

**జవాబు** : క్రింది కేడర్‌లో 24 సం॥ల స్కేలు తీసుకుని పదోన్నతి పొందిన సందర్భంలో పై కేడర్‌లో ఆప్షన్ అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. పదోన్నతి తేదీనే మీ వేతన స్థిరీకరణ ఎఫ్ఆర్ 22(ఎ) (1) ప్రకారం చేయబడుతుంది. క్రింది కేడర్‌లో ఇంక్రిమెంట్ తేదీ అయిన జూలై 1వ తేదీకి ఎఫ్ఆర్ 31(2) ప్రకారం వేతన పున: స్థిరీకరణ జరుగుతుంది. మీ ఇంక్రిమెంట్ జూలైగానే కొనసాగుతుంది.

**ప్రశ్న** : క్యాన్సర్ వైద్యానికి ప్రత్యేక సెలవు ఉంటుందా?

**– పి.నరసింహం,** అనంతపురం

**జవాబు** : క్యాన్సర్‌కు తీసుకునే వైద్యానికి ప్రత్యేక సెలవు అంటూ ఏదీ ఉండదు. అర్ధజీతపు సెలవు కాలానికి 6 నెలల వరకు పూర్తి జీతం చెల్లించబడుతుంది.

**ప్రశ్న** : ఇటీవల బదిలీ అయిన ఒక ఉపాధ్యాయుడికి అర్ధ జీతపు సెలవు ఖాతాలో ఆయన ఆ మండలంలో పని చేసిన తేదీ వరకు లెక్కించి దామాషాగా నమోదు చేసారు. సరియైనదేనా?

**– పి.సత్యవతి,** నెల్లూరు

**జవాబు** : ఆ విధంగా చేయరాదు. ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు 1933 రూల్ నం.13(ఎ) ప్రకారం పూర్తి అయిన సంవత్సర కాలానికి 20 రోజులు జమ చేయాలి. సంవత్సరం మధ్యలో ఆ విధంగా విభజించి వేయడం కుదరదు.

**ప్రశ్న** : పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు వేతన స్థిరీకరణకు ఆప్షన్ తప్పనిసరిగా ఇవ్వాలా?

**– కె.శ్రీరామచంద్రమూర్తి,** ఏలూరు

**జవాబు** : ఉద్యోగి పదోన్నతి పొందినప్పుడు ఆప్షన్ ఇచ్చినా ఇవ్వకపోయినా అతనికి ఏది లాభదాయకము అవుతుందో ఆ విధంగా సంబంధిత అధికారే నిర్ణయించవచ్చును.

**ప్రశ్న** : సెలవులలో విదేశాలకు వెళ్ళాలంటే అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలా?

**– బి.నాగేంద్రం,** విజయవాడ

**జవాబు** : అవును. సెలవులైనా, పని దినాలైనా అధికారుల అనుమతితోనే వెళ్ళవలసి ఉంటుంది.

**ప్రశ్న** : నేను 10% హెచ్ఆర్ఏ ప్రాంతం నుండి 12% హెచ్ఆర్ఏ ఉన్న పాఠశాలకు బదిలీ అయ్యాను. 12% హెచ్ఆర్ఏతో బిల్లు పెడితే మండలం మొత్తం ఏక రీతిగా హెచ్ఆర్ఏ ఉండాలని ట్రెజరీ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అదే పాఠశాలలో గతం నుండి పనిచేస్తున్న ఉపాధ్యాయునికి 12% హెచ్ఆర్ఏతో జీతం బిల్లు మంజూరు చేస్తున్నారు. సరియైనదేనా?

**– బి.మరియదాసు,** కొల్లిపర

**జవాబు** : సరియైనది కాదు. హెచ్ఆర్ఏ మండలం మొత్తం ఏకరీతిగా ఉండాలనటం సదరు అధికారుల అవగాహన లేమిని తెలియజేస్తుంది. ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయండి. స్థానిక యుటియఫ్ నాయకత్వం సహకారం తీసుకోండి.

**ప్రశ్న** : ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వ్యక్తిగత క్యాడర్ ప్రమోషన్‌ను రాత పూర్వకంగా వదులుకున్నారు. అయితే ఆయనకు ప్రస్తుతం క్యాడర్‌లో 12/18/24 స్కేల్ మంజూరు చేయవచ్చునా? తెలియజేయండి.

**– ఎం.రామ్,** మెయిల్

**జవాబు** : ప్రస్తుతం తీసుకుంటున్న ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ కొనసాగుతుంది. రాబోవు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్‌స్కీమ్ ఇవ్వరు.

## మీ పిల్లలతో కలిసి ఆడుతున్నారా?

తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో ఆటలు ఆడుతుండాలి. అవి పిల్లలకు సరదాగా ఉండటంతో పాటు వారిలో కుతూహలాన్ని కలిగించేలా చూసుకోవాలి. దీనివల్ల....

1. పిల్లల్లో ఏకాగ్రత శక్తి పెరుగుతుంది.
2. సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు అలవడుతాయి.
3. ఇతరులతో కలిసి సమన్వయంతో పనిచేయడం నేర్చుకుంటారు.
4. ఆత్మ విశ్వాసం పెంపొందించుకుంటారు.
5. కుటుంబ అనుబంధాలు బలపడతాయి.

**– అమీ, పేరెంటింగ్ కోచ్**

**ఈనాడు సౌజన్యంతో....**




## శ్రీకాకుళం

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సర కాలం పూర్తికా వస్తున్నప్పటికి ఇంతవరకు ఉద్యోగులకి ఎటువంటి ఆర్థికపరమైన లాభం చేకూర్చలేదని రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడడం జరిగింది ఉద్యోగులకి 2023 నుండి బకాయి పడ్డ డిఏ, ఐ.ఆర్.లు వెంటనే చెల్లించాలని పిఆర్సి కమిటీని నియమించి ఐ.ఆర్. (మధ్యంతర భృతి) చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. ఈ మధ్యన జరిగిన బదిలీలలో రిలీవర్లు లేక చాలామంది పాత స్థానాల్లోనే ఉండిపోయారని వెంటనే వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.




అలాగే మార్చి 30నాటి రోల్ ఆధారంగా పాఠశాలలకు పోస్టులు కేటాయించారని మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి పోస్టులు కేటాయించారని ఇప్పుడు జూన్ 30 రోలు తీసుకొని రేషనైజేషన్ చేస్తామనడం సరైన పద్ధతి కాదని సూచించారు

ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పెట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్ బలోపేతం కావాలంటే కనీసం రెండు మూడు సంవత్సరాల వాటికి అవకాశం కల్పించాలని రోల్ తో సంబంధం లేకుండా పోస్టులు కేటాయించాలని సూచించారు అలాగే జూన్ జూలైలో చాలామంది ఉపాధ్యాయులు పదవి విరమణ చెందుతున్నారు వీరి స్థానంలో నెలవారీ ప్రమోషన్లతో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పాఠశాలలకు రావలసిన స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్ని 50 శాతాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని మన బడులను మనమే రక్షించుకోవాలని సమావేశంలో నిర్ణయించడమైనది. అలాగే మండల విద్యాశాఖ అధికారులు వారి యొక్క అనాలోచిత నిర్ణయాలు వల్ల చాలా మండలాల్లో ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేశారని, ముఖ్యంగా మందస మండలంలో మొత్తం పది యుపి స్కూలు మూసివేసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేశారని, అందుకుగాను మందస ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కమిటీ మందస ఎంఈఓని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మందస మండలంలో మూసివేసిన ప్రాథమికోన్నత పాఠశాలలను వెంటనే తెరిపించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వారిని కోరడమైనది.

ఈ కార్యక్రమములో గౌరవాధ్యక్షులు కే వైకుంఠరావు, సహాధ్యక్షులు కేదాలయ్య, బి ధనలక్ష్మి, కోశాధికారి బి రవికుమార్, జిల్లా కార్యదర్శులు హెచ్ అన్నాజీ, జి నారాయణరావు, టివి టి భాస్కరరావు, ఎం వెంకటరమణ, కే రమేష్, జి శ్రీరామచంద్రమూర్తి, బాలక శంకర్రావు, బోడ శ్రీను, రాష్ట్ర కౌన్సిలర్లు డి ప్రకాష్, జి కోదండరావు, ఆడిట్ కమిటీ సభ్యులు పి ఉమా భాస్కర్, జయరాం, డి గణపతి వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సోంపేట:** సోంపేట మండల కేంద్రంలో శనివారం యు టిఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు లండ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు మరింత బలోపేతం చేయాలని, పిల్లలకు శాస్త్రీయ అవగాహనతో కూడిన విద్యను అందించాలని, తల్లిదండ్రులు ఆర్థిక భారం లేని ప్రభుత్వ విద్యను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

మండల అధ్యక్షులు కూర్మారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు దూరమవుతున్న బాల, బాలికలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలియజేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి జి దొరబాబు మాట్లాడుతూ ప్రజలలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, తల్లిదండ్రులను మరింత గౌరవించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు హేమ చంద్రరావు, కాళిదాసు, రవికుమార్, కుమారస్వామి, ప్రకాశరావు, రమేష్ పాల్గొన్నారు.

## విజయనగరం

జిల్లా పరిషత్ మినిస్టీరియల్ హాల్ విజయనగరంలో జూలై 6న యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశం ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నాణ్యమైన విద్యపై కాకుండా యోగాడే, మెగా పేరెంట్స్ సమావేశాలు విజయవంతం కోసం ఆదేశాలు జారీ చేస్తున్నారని ఉపాధ్యాయులను పాఠశాల సమయం అంతా బోధనకు కేటాయించేలా చూడాలని, మిగులు ఉపాధ్యాయులను పాఠశాలలకు నిర్దిష్టంగా కేటాయించకుండా క్లస్టర్ స్కూల్స్ కి కేటాయించి ఏ ఉపాధ్యాయుడు కూడా ఒకచోట పని చేయించకుండా తిప్పుతున్నారని ఈ విధానం మూలంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదని, మోడల్ ప్రైమరీ స్కూల్లో కాకుండా ఫౌండేషన్ స్కూల్లో, బేసిక్ ప్రైమరీ స్కూల్లో ఎక్కువ ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని, వీటిని కాపాడుకునే బాధ్యత సమాజ సహకారంతో ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు

యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవిఆర్ కే ఈశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు 1500 మందికి పొజిషన్ ఐడీలు లేక క్యాడర్ స్ట్రెంత్ లేక జీతాలకు నోచుకోని పరిస్థితుల్లో ఉన్నారని ఉపాధ్యాయులు అందరికీ పొజిషన్ ఐడీలు

కేటాయించి జీతాలు మంజూరు చేయాలని, వ్యవసాయ, రైతాంగ, కార్మిక సంఘాలు జులై 9న చేపడుతున్న సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, కార్మిక సంఘాలతో ర్యాలీలు, సదస్సులలో పాల్గొంటుందని ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్‌సి, ఐఆర్, డిఏ బకాయిలు పెన్షనర్స్ కు రావలసిన గ్రాట్యూటీ బకాయిలు విడుదల కోసం జేఏసీతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలలో యుటిఎఫ్ గా పాల్గొంటుందని, ఐక్య ఉద్యమాలకు ముందే ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే విజయ్ గౌరి మాట్లాడుతూ ఎన్ఇపి అమలు చేయడం మూలంగానే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గుతున్నారు అని సమాంతర మీడియం అమలు చేస్తేనే విద్యార్థులు సమగ్ర అభివృద్ధి చెందుతారని విద్యారంగంలో ప్రపంచ బ్యాంకు సంస్థలు వెనక్కు తీసుకుంటేనే ప్రభుత్వ విద్యారంగం బలపడుతుందని తెలియజేశారు

ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జేఆర్సి పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పీ కస్తూరి, రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు డి రాము, రాష్ట్ర కౌన్సిలర్ ఏ సత్య శ్రీనివాస్, జిల్లా గౌరవాధ్యక్షుడు అప్పలనాయుడు, జిల్లా సహాధ్యక్షులు వి ప్రసన్నకుమార్, జి పార్వతి, జిల్లా కోశాధికారి సిహెచ్ భాస్కర రావులు ప్రసంగించారు. జిల్లా కార్యదర్శులు ఎన్ సత్యనారాయణ, ఎం కేశవరావు, కే ప్రసాదరావు, సిహెచ్ తిరుపతి నాయుడు, జి రాజారావు, కే శ్రీదేవి, వి రాధా భవాని, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి, మంచి విద్యను అందించి, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలను విద్యా కేంద్రాలుగా మార్చుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఎన్ఎడిలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ, ప్రభుత్వం జిఒ 19 ద్వారా 9 రకాల పాఠశాలలు ఏర్పాటుచేసిందని, 9652మోడల్ ప్రాథమిక పాఠశాలు, 1- 10 తరగతుల ఉన్నత పాఠశాలలో 1552, ప్రాథమికోన్నత పాఠశాలలు అప్‌గ్రేడ్ చేసి 779 ఉన్నత పాఠశాలలు, ఫౌండేషన్ పాఠశాలలో 5000, బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 19,000 ఉన్నాయని తెలిపారు. ఫౌండేషన్, బేసిక్ ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారే ప్రమాదం ఉందని, వీటిని బలమైన పాఠశాలలుగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తద్వారా ప్రభుత్వ విద్యారంగ మనుగడ సాధ్యపడుతుందన్నారు. జిఒ 22 ద్వారా జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో 67,732 మంది బదిలీ అయ్యారని, 4779 మందికి ప్రమోషన్ వచ్చిందని వివరించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దానికి అనుగుణంగా విద్యా విధానాన్ని అమలు చేయాలని, పాఠశాల పని వేళల్లో బోధనేతర పనులు, శిక్షణా తరగతులు లేకుండా చూడాలని కోరారు. ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి కమిషన్‌ను నియమించి, 30% ఐఆర్ ప్రకటించాలని, డిఎ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టిఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించుటకు నమోదు డ్రైవ్‌ను జులై 5 వరకు చేపట్టాలని, యుటిఎఫ్ కేడర్ అంతా నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, 10మంది పిల్లలను చేర్పించిన వారిని మండల స్థాయిలో, 20మంది పిల్లలు చేర్పించిన వారిని జిల్లా స్థాయిలో అభినందన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్. ప్రభాకర్, రొంగలి ఉమాదేవి, కోశాధికారి కె. రాంబాబు, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రిజ్వాన్, రియాజ్, నాయకులు బి. జనార్ధన్, మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అనకాపల్లి

అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి కమిటీ చైర్మన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా "సుపరిపాలన" అనే ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని కోరారు. కమిటీని నియమించిన వెంటనే మధ్యంతర భృతి కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ, పిఎఫ్, ఏపిజిఎల్ఐ సరెండర్ లీవ్‌లు మరియు రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించవలసిన 20వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగుల చేత తు.చ తప్పకుండా పని చేయించుకుంటున్న ప్రభుత్వం అదే రీతిగా,సకాలంలో చెల్లించ వలసిన ఆర్థిక బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం గ్రాట్యూటీ కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీమతి వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షులు పి. వెంకట్రావు, సహాధ్యక్షులు రొంగలి అక్కు నాయుడు, కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు జిఎస్ ప్రకాష్, రమేష్ రావు, సీనియర్ నాయకులు, జీకే ఆర్ స్వామి, ఎస్ఎస్ నాగమణి, శంకర్ ప్రసాద్, ఉప్పాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు పాడేరు

**చింతూరు :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చింతూరు డివిజన్ నాలుగు మండలాల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం కూనవరం మండలంలోని జిపిఎస్ టేకులబోరు పాఠశాలలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.

అల్లూరి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని పనిచేయాలనీ, భవిష్యత్లో ప్రభుత్వ పాఠశాల మనుగడ రోజూ రోజకు ప్రశ్నార్థకంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలలను రక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కోరారు.

నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు, ముత్తయ్య, జగదీష్, డివివి. సత్యనారాయణ, బ్రహ్మయ్య, రాజారావు, ఐటిడిఎ సబ్‌కమిటీ సభ్యులు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్.

ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనా ఉందని, సర్కార్ బడుల్లో అడ్మిషన్ల పెంపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన లక్ష్మ ణరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పని చేయాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల దగ్గర చదివించాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయులని బోధనకి ఎక్కువ సమయం కేటాయించే విధంగా చూడాలని, ఆన్లైన్ పనులను ప్రభుత్వం చెప్పటం మానుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహారు కుమార్ మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ కాన్సెప్ట్‌ను వినియోగించుకుని, ఉపాధ్యాయ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రాథమిక పాఠశాలల రోల్ పెంచాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య మాట్లాడుతూ గతకాలం సంఘం కార్యకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టారు. జరిగిన బదిలీల విషయంలో ఉపాధ్యాయ సంఘాలను ఐక్యంగా నడిపి ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వంతో మాట్లాడి అనేక సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె. శ్రీని వాసరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సీహెచ్ శ్రీనివాస్, యుటియఫ్ నాయకులు మచ్చా శ్రీనివాస్, ఎం. కృష్ణయ్య, పి. నాగేశ్వరరావు, హరిప్రసాద్, కె. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

**21.07.2025** యుటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎన్.టి.ఆర్. జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం జరిగింది. ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం సమావేశానికి అధ్యక్షత వహించిన ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఏ.సుందరయ్య (యుటిఎఫ్) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్.సి. కమిటీకి కమిషనర్‌ను వెంటనే నియమించాలని, ఈలోగా 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు, 2021 నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధ్యాయులు పాఠశాలలో విలువైన సమయంను బోధనకు కేటాయిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు వారంలో కనీసం ఒకరోజు మండలంలో అందుబాటులో ఉండి ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత కార్యకలాపాల రిపోర్టుని ప్రవేశపెట్టారు. డిప్యూటీ సెక్రెటరీ జనరల్, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి మాట్లాడారు.

## గుంటూరు

బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలటే ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావడానికి ఆ రంగంలో పనిచేసే ఉపాధ్యాయులే ప్రత్యేకమైన కృషి చేయాలని చెప్పారు. అన్ని రకాల సదుపాయాలున్న, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులున్న ప్రభుత్వబడి అభివృద్ధి చెందాలని, తద్వారా సమాజంలో బాధ్యత గల పౌరులు తయారవుతారని అన్నారు. ప్రభుత్వ బడిపట్ల సమాజానికి, తల్లిదండ్రులకి నమ్మకం కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు అందరూ జూలై మొదటి వారంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కోసం ప్రత్యేక క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు.

2 నెలల క్రితం జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో 67,732మంది వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారని, 47వేల మంది ప్రమోషన్లు పొందారని చెప్పారు. ఇప్పటికీ కొన్ని సమస్యల వెంటాడుతున్నాయని, జీతాలు సకాలంలో రావడం లేదని, రిలీవ్ల ఇవ్వడం లేదని తెలిపారు. గుంటూరు సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్ కుసుమకుమారి మాట్లాడుతూ బదిలీల చట్టం ద్వారా జరిగిన బదిలీలు, ప్రమోషన్లలో ఉన్న అసంబద్ధాలను సరిజేయడానికి యుటిఎఫ్ అన్ని సంఘాల్ని

కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేసిందని, తద్వారా మెజారిటీ ఉపాధ్యాయులకు న్యాయం జరిగిందని తెలిపారు.

బదిలీలు ప్రమోషన్లలో క్యాడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడిలు, డిడిఓ కోడ్స్ త్వరితగతిన పూర్తి చేసి ఉపాధ్యాయుల సమస్యలు, జీతాల సమస్య పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ 12వ పిఆర్సీ చైర్మన్ ను తక్షణం నియమించి, పెండింగ్లో ఉన్న డిఏలను, ఆర్థిక బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం. కళాధర్ మాట్లాడుతూ విద్యారంగ వికాసం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం పనిచేసే సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. బదిలీలు, ప్రమోషన్ల సందర్భంగా ఉపాధ్యాయులకు ఎదురైన ప్రతి సమస్యను చిత్తశుద్ధితో కృషిచేసి పరిష్కరించామని, భవిష్యత్తులో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషిని కొనసాగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 'ఊరి బడిలో పిల్లల్ని చేరుద్దాం' అనే పోస్టర్లను ఆవిష్కరించారు.

సమావేశంలో గుంటూరు జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, వై.నాగమణి, కోశాధికారి గయాసుద్దాలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, జి. వెంకటేశ్వరరావు, ఎం. గోవిందు, ఎమ్ఎ షకీలాబేగం, టి. ఆంజనేయులు, ఎ. శ్రీనివాసరావు, బి.ప్రసాద్, కె. కేదార్నాథ్, కె. కామాక్షి, ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**తెనాలి :** పాఠశాలల్లో సెల్‌ఫోన్‌తో పని లేని విధానం కావాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. యుటిఎఫ్ గుంటూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్ అధ్యక్షతన స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది.

ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెల్‌ఫోన్ ప్రభావంతో పిల్లలు పాడవుతున్నారని, ఉపాధ్యాయుల బోధనపైనా ప్రభావం పడుతోందని అన్నారు. రోజువారీ యాప్‌లతో రకరకాల సమాచారం అప్‌లోడ్, డౌన్‌లోడ్‌తోనే ఉపాధ్యాయులు తల మునకలవుతున్నారని చెప్పారు. రకరకాల సమాచారం పంపడం, ఆన్‌లైన్ శిక్షణలతో ఉపాధ్యాయుల బోధన సమయం హరించుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కూడా బోధన సమయంలో సెల్‌ఫోన్‌ను నియంత్రణ లో ఉంచాలని ఆయన కోరారు.

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని, అతిగా ఆధార పడితే, దానికి బానిసగా మారి కర్తవ్యం మరుగునపడే ప్రమాదం ఉందని అన్నారు. బోధన సమయాన్ని పిల్లలకు మాత్రమే కేటాయించాలని, పాఠశాల రోజువారి పనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులపై ఉందని చెప్పారు. ప్రభుత్వ బడి పట్ల నమ్మకంతో విద్యార్థుల్ని పంపించిన తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన విద్య ఇచ్చే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా ఒక గంట పాఠశాలలో సమయాన్ని గడిపి విద్యార్థులకు బోధన చేయాలని కోరారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పిటిఎంను ఈవెంట్‌గా కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా నడపాలని, విట్నెస్ అధికారిని నియమించాలనే ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ టి.ఎస్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి చైర్మన్‌ను తక్షణం నియమించాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరారు.

గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్, ఎం.కళాధర్ మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు ప్రక్రియ పూర్తయిందని, వచ్చిన ఉపాధ్యాయులకు డిడిఒ కోడ్స్, పొజిషన్ ఐడీలు కేటాయించి జీతాలు ఈ నెలలోనే చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి గయాను ద్దౌలా, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

## పల్నాడు

విద్యార్థులకు నైతిక విలువలు ప్రభుత్వ బడిలోనే సాధ్యమని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. యూటీఎప్ పల్నా డు జిల్లా కార్యవర్గ సమావేశం నరసరావుపేటలో జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల్లో పిల్లల్ని చేరిస్తే నాణ్యమైన విద్య ఇస్తామని చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ బడిని బతికించుకోవడం కోసం మన వంతు ప్రయత్నం చేద్దామని ఉపా ధ్యాయులకు పిలుపిచ్చారు. రాష్ట్రంలో 52 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచుకోవడం ద్వారానే ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుతున్నాయన్నారు.

సభలో యూటీఎప్ జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టీఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం మోహనరావు, గౌరవ అధ్యక్షుడు ఎస్కే ఖాశీంపీరా, సహాధ్యక్షుడు జేవీడీ నాయక్, ఏ భాగేశ్వరిదేవి, కోశాధికారి ఎం రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్ సుందరరావు, డీవీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లల్ని చేర్పించే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు కోరారు.

ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు కాపాడాలంటే ప్రభుత్వ విద్యా రంగం

బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావడానికి ఆ రంగంలో పనిచేసే ఉపాధ్యాయులే ప్రధాన భూమిక నిర్వహించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పెరగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రకాల సదుపాయాలున్న ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలు అభివృద్ధి చెందాలని అన్నారు. తద్వారా సమాజంలో బాధ్యత గల పౌరులు తయారవుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్య పట్ల సమాజానికి, తల్లి, దండ్రులకు నమ్మకం కలిగించే విధంగా ఉపాధ్యాయులు తమ పని పద్ధతులను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాలుగు మంచి మాటలు, నాలుగు అక్షరాలు నేర్పాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు జూలై మొదటి వారంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ మాట్లాడుతూ బదిలీల చట్టం ద్వారా జరిగిన బదిలీలు, ప్రమోషన్లలో ఉన్న అసంబద్ధాలను సరిజేయడానికి యుటిఎఫ్ అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేసిందని అన్నారు. తద్వారా మెజారిటీ ఉపాధ్యాయులకు న్యాయం చేయగలిగామని అన్నారు. బదిలీలు, ప్రమోషన్లలో క్యాడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడిలు, డిడిఓ కోడ్స్ త్వరితగతిన పూర్తి చేసి ఉపాధ్యాయుల సమస్యలు, జీతాల పరిష్కారం చేయాలని కోరారు.

**ప్రకాశం**

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచాలని యుటిఎఫ్ శ్రేణులకు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం ఒంగోలులో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో నాణ్యమైన, సమానమైన విద్య అందాలంటే ప్రభుత్వ విద్యావిధానం బలపడాలన్నారు. బేసిక్ ప్రైమరీ పాఠ శాలల్లో 40 మంది విద్యార్థులు దాటితే 3వ పోస్టు ఇవ్వాలని, 2 సం॥లు ఒక ఉపాధ్యాయుడు ఒకేచోట పనిచేసేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

యుటిఎఫ్ జిల్లా అధ్య క్షుడు అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ కార్యకర్తలు అదనంగా పనిచేసి పాఠశాలలను సమాజానికి దగ్గరకు చేర్చాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరినీ బోధనేతర పనులు తగ్గించి ఎన్‌రోల్‌మెంట్ పెంచే వాతావరణాన్ని కల్పించాలన్నారు. జిల్లాలో రిలీవర్ లేక చాలా మంది ఉపాధ్యాయులు బదిలీ అయినా పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని బదిలీ, ప్రమోషన్ తీసుకున్న ఉపాధ్యాయులందరినీ కొత్త స్థానాల్లో పనిచేసేలా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.రవి, సహాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, కోశాధికారి చిన్నస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజసులోచన తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి, మంచి విద్యను అందించి, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలను విద్యాకేంద్రాలుగా మార్చుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ పిలుపిచ్చారు.

చిత్తూరు జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దానికి అనుగుణంగా విద్యావిధానాన్ని అమలు చేయాలని పాఠశాల పనివేళల్లో బోధనేతర పనులు, శిక్షణా తరగతులు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం జీవో 19 ద్వారా 9 రకాల పాఠశాలలు ఏర్పాటు చేసిందని, 9652 మోడల్ ప్రాథమిక పాఠశాలు, 1నుంచి 10 తరగతుల ఉన్నత పాఠశాలలో 1552, ప్రాథమికోన్నత పాఠశాలలు అప్‌గ్రేడ్ చేసి 779 ఉన్నత పాఠశాలలు, ఫౌండేషన్ పాఠశాలలో 5000, బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 19,000 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీవో 22 ద్వారా జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో 67, 732 మంది బదిలీ అయ్యారని, 4, 779 మందికి ప్రమోషన్ రావడం జరిగిందన్నారు.

జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి కమీషన్ నియమించి, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, డిఏ చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. మణిగండన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించుటకు నమోదు డ్రైవ్‌ని జులై 5 వరుకు చేపట్టాలని యుటిఎఫ్ కేడర్ అంతా నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని 10మంది పిల్లలను చేర్పించిన వారిని మండల స్థాయిలో, 20 మంది పిల్లలు చేర్పించిన వారిని జిల్లా స్థాయిలో అభినందన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్. రెహనా బేగం, కె.రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్పీ బాషా, పిఆర్.మునిరత్నం, జిల్లా కార్యదర్శులు ఏ కృష్ణమూర్తి, సిపి. ప్రకాష్, కె.సరిత, టి. దక్షిణామూర్తి, పంటపల్లి సురేష్, ఎం.పార్థసారథి పాల్గొన్నారు.

**అన్నమయ్య**

పి.ఆర్.సిని అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డిఏతో పాటు ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్‌లు డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణంలోని వై.వి.నాగిరెడ్డి కళాశాలలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అనీ, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని, పీఆర్‌సిని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి

సంవత్సరం గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించు కోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్‌లతో, వివిధ రకాల శిక్షణలు, ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ సంఘాల అనేక పోరాటాలతో ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ, ఆందోళన నెలకొందన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చెయ్యాలనుకుంటే డియస్సీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేసి పోరాటానికి దిగుతామని వారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి, హేమలత, జిల్లా కోశాధికారి బి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు పి.వెంకట సుబ్బయ్య, వై.శ్రీధర్ రెడ్డి, రమణమూర్తి, పురం వెంకటరమణ, దావుద్దీన్, భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లు డి.చెంగల్ రాజు, శివారెడ్డి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల రాష్ట్ర సబ్ కమిటీ కన్వీనర్ చంద్ర శేఖర్, జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ సాదిఖ్ ఖాన్ ,ప్రచురణ విభాగం కన్వీనర్ విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, అజ్మతుల్లా, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**కడప**

ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంటిమిట్ట మండలాధ్యక్షుడు గాజులపల్లె గోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం అనీ, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని, పిఆర్‌సిని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి సంవత్సరం గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించు కోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్‌లతో, వివిధ రకాల శిక్షణలు,ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ,ఆందోళన నెలకొందన్నారు.ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చెయ్యాలనుకుంటే డియస్సీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేసి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యడాల సురేష్ కుమార్, ట్రెజరర్ సుబ్బరాయుడు, సహాధ్యక్షుడు బ్రహ్మయ్య, నాయకులు మస్తానయ్య, రవూఫ్ బాషా, శివరామకృష్ణం రాజు, బాబు, విశ్వనాథ్, ఖదీర్ భాష, ఆగస్టీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికా వస్తున్నప్పటికి ఇంతవరకు ఉద్యోగులకి ఎటువంటి ఆర్థిక పరమైన లాభం చేకూర్చలేదని యుటియఫ్ రాష్ట్ర సహఅధ్యక్షులు కె.సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడడం జరిగింది. ఉద్యోగులకి 2023 నుండి బకాయి పడ్డ డిఏలను వెంటనే చెల్లించాలని పిఆర్‌సి కమిటీని నియమించి ఐర్ (మధ్యంతర భృతి) చెల్లించాలని జిల్లా ప్రధానకార్యదర్శి బి నవీన్‌పాటి డిమాండ్ చేశారు. ఈ మధ్యన జరిగిన బదిలీలలో రిలీవర్లు లేక చాలామంది పాత స్థానాల్లోనే ఉండిపోయారని వెంటనే వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మార్చి 30నాటి రోల్ ఆధారంగా పాఠశాలలకు పోస్టులు కేటాయించారని, మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి పోస్టులు కేటాయించారని, ఇప్పుడు జూన్ 30 రోలు తీసుకొని రేషనలైజేషన్ చేస్తామనడం సరైన పద్ధతి కాదని సూచించారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పెట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్ బలోపేతం కావాలంటే కనీసం రెండు మూడు సంవత్సరాల వాటికి అవకాశం కల్పించాలి.

**అనంతపురం**

విద్యార్థులకు నాణ్యమైన, నైతిక విలువలతో కూడిన విద్యను అందించే ప్రభుత్వ బడులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవింద రాజులు, లింగమయ్య పిలుపునిచ్చారు. నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఉన్న నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేరుస్తారన్నారు. వారికి చదవడం, రాయడంతోపాటు, నైతిక విలువలు నేర్పడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్చడానికి డ్రైవ్ చేపట్టాలని కోరారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ పాఠశాల ప్రారంభదినాల నుండి విద్యలో వెనుకబడిన విద్యార్థులకు చదువుపై ఆసక్తిని కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో వచ్చే సమస్యలపై పోరాటం చేస్తూనే విద్యార్థులకు విద్య నేర్పడంలో



## మామిడి పాలెం ఉన్నత పాఠశాలలో 160మంది చేరిక

ఈ విద్యా సంవత్సరంలో మామిడిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రికార్డు స్థాయిలో 160 మంది విద్యార్థులు చేరారని ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు గులాబీలతో స్వాగతం పలికారు. వీరిలో 47 మంది పలు ప్రైవేటు విద్యాసంస్థల నుంచి వచ్చారని హెచ్ఎం వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృ ద్ధికి ప్రభుత్వ కృషిని గుర్తించి వీరంతా వచ్చి చేరుతున్నారని, దీంతో తమపై బాధ్యత మరింత పెరిగిం దన్నారు. అందరం బృందంగా కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. బాబు, నారాయణరావు, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, లక్ష్మి, జ్యోతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధిని ఉపాధ్యాయులను ప్రదర్శించాలని కోరారు. యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నిరంతరం భాగస్వామ్యం కావాలని కోరారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా కార్యదర్శులు అబ్దుల్ వహాబ్ ఖాన్, శేఖర్రాముడు, సుబ్బరాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**13. 07. 2025**

పి.ఆర్.సి కమిటీని నియమించాలని 30% ఐఆర్ ను ప్రకటించాలని పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలన్నిటిని వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ భవనం నందు జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, సి లింగమయ్యలు డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అనీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుని సుపరిపాలన ఉత్సవాలు జరుపుకుంటున్న వేల, ఉద్యోగ ఉపాధ్యాయులతో తూచా తప్పకుండా పనిచేయించుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులు, రిటైర్ అయిన వారికి రావలసిన 20వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, పిఆర్సి కమిషన్ వెంటనే ప్రకటించాలని, పి.ఆర్.సి.ని అమలు చేయడానికి కాలయాపన జరుగుతున్న వేళ వెంటనే 30% ఐఆర్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించుకోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్లతో, వివిధ రకాల శిక్షణలు, ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు హనుమంత్ రెడ్డి, ప్రమీల, అర్జున్, సంజీవ్ కుమార్, శేఖర్, రాముడు, సుబ్బరాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, రాష్ట్ర కౌన్సిలర్లు ఈశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, రాజేంద్ర రాజశేఖర్, గంగాధర్, సబ్ కమిటీ కన్వీనర్లు రామాంజనేయులు, సురేష్ బాబు, చిత్తప్ప, ఏపీ మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు, శివానంద వివిధ మండలాల నాయకులు హాజరైనారు.

### శ్రీసత్యసాయి

**ధర్మవరం :** పెండింగ్లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని ఒక వేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. మెమో 57 ప్రకారం సెప్టెంబరు 2024కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్సన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, ధర్మవరం జోన్ నాయకులు జనేయులు, రామాంజినేయులు, సాయిగణేశ్, వెంకటకిశోర్, యూటీఎఫ్ రిటైర్డ్ పెన్సనర్స్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

## ఉద్యమ వార్తలు

### తూర్పుగోదావరి

బదిలీ అయిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ. షరీఫ్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు జరిగి ఇప్పటికీ రెండు నెలలు పూర్తి కావొస్తున్నాఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీని వల్ల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి

ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గత పిఆర్సి బకాయిలతో పాటు 2024–25 సంవత్సరాల్లో ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలు, 

## స్టడీ సర్కిల్స్

2021 నుంచి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు, ఎపిజిఎల్ఐ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి ఇవిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్వేచ్ఛగా బోధన చేసేలా అనువైన వాతావరణాన్ని కల్పించాలని ఉపాధ్యాయులను ఒత్తిడి గురి చేయడం సరికాదన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ మాట్లాడుతూ ఈ యాప్ నుంచి బోధ నేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కట్టుబడి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు కె.రమేష్బాబు, పి. శ్రీనివాస మూర్తి, కె. నాగభూషణం, చిలుకూరి శ్రీనివాస్, కెవిఎస్. ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ

బదిలీ అయిన ఉపాధ్యాయులు జీతాల సమస్య పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ కోరారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 2024 2025 సంవత్సరాల్లో ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న నాలుగు కరువు భత్యాలు చెల్లించాలని కోరారు. 2021 నుండి ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా బోధన చేసేందుకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని కోరారు. బోధనేతర పనులు నుండి, యాప్ల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కట్టుబడి పని చేయాలని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయవాడ కార్పొరేషన్లో ఖాళీలు భర్తీ చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్లో ఎసిటిలకు తెలుగు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా సహాధ్యక్షురాలు పి.లీల, జిల్లా కోశాధికారి పి. నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె.గంగ రాజు, డి.హరి ప్రసాద్, బి.రెడ్ స్టార్, జె.సుధానంద్, కె. సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం

బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం ఆదివారం నాడు యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు మాట్లాడుతూ బదిలీలు పూర్తయి నెల రోజులు గడుస్తున్నా కొత్త పోస్టులకు పొజిషన్ ఐడీలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. ఉపాధ్యాయుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో రిలీవర్స్ లేకుండా చాలామంది ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్నారని, డీఎస్సీ ద్వారా పోస్టులు ఇవ్వబడినా ఇంకా 500 ఎస్టి పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత గల అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను తక్షణమే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పాత పిఆర్సి కమిటీని రద్దు చేయడం తప్ప కొత్త పిఆర్సి, ఐఆర్ ప్రకటనలపై ఎటు వంటి ప్రగతి లేకపోవడం ఉద్యోగులు, ఉపాధ్యాయులలో తీవ్ర నిరాశకు కారణమవు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే చెల్లించడమే గాక, కొత్త పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఒక గంట అదనంగా పనిచేసి పేద, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కషి చేయాలని సూచించారు.

సమావేశం అనంతరం ఎస్టిఎఫ్ఐ 9వ ఆల్ ఇండియా ట్రైనియల్ కాన్ఫరెన్స్ పోస్టర్ను ఎస్టిఎఫ్ఐ ఈసీ సభ్యులు కొమ్మొజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్. చిన్న స్వామి, జిల్లా కార్యదర్శులు ఎం.సత్యనారాయణ రెడ్డి, పి. బాలవెంకటేశ్వర్లు, సిహెచ్.ప్రభాకర్ రెడ్డి, ఎం.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## కడప

ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు కొండంత అని, చేసింది గోరంత మాత్రమేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో కూటమి పెద్దలు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని, ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను నామమాత్రంగానే చెల్లించారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. గత పిఆర్సి బకాయిలతో పాటు డిఎ, సరెండర్ లీవ్, ఎపిజిఎల్ బకాయిలు చెల్లింపులకు

నోచుకోలేదన్నారు. 2024, జూను 12వ పిఆర్సి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియ మించిన పిఆర్సి చైర్మన్ డాక్టర్ మన్మోహన్ సింగ్ చైర్మన్ బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాది కావస్తున్నా నూతన చైర్మన న్ను నియమించకపోవడం దారుణమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను చెల్లిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డిఎలను సైతం చెల్లించకపోవడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక్క రూపాయి కూడా వేతనంలో పెరుగుదల లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ వేతనాలు పెరుగుతాయని, తమ జీవితాలు మెరుగవుతాయని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పదేపదే గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు సూపర్ సిక్స్ లోకి వస్తారో, రారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ పథకాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగులను ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. ఉద్యోగులకు నెలసరి జీతాలను చెల్లించడమే ప్రభుత్వం గొప్పగా భావిస్తున్నట్లుందన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వానికి గడువు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇంతకాలం సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేపట్టకుండా వేచి చూశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, నాయకులు డి.సుబ్బారావు, సూర్య కుమార్, హిఫాజతుల్లా, శేషగిరిరావు పాల్గొన్నారు.

## కర్నూలు

ఉపాధ్యాయులకు 24 రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కేవలం బోధన సంబంధించిన పనులను అప్పగించాలని, బోధ నేతర పనులను అప్పగించరాదన్నారు. ఇటీవల కాలంలో బదిలీ. పదోన్నతి పొందినటువంటి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదన్నారు. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వారికి జీతాలు చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు.

జూలై 20న కర్నూలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు. నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఉపాధ్యాయులకు ఇటీవల కాలంలో యోగా, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పేరుతో విద్యార్థులకు బోధించకుండా వీటిపైనే దృష్టి సారించాల్సి వచ్చిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కూడా అనేక యాప్లలో పలు రకాల ఫోటోలను ఉపాధ్యాయులు, హెచ్ఎలు అప్లోడ్ చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉపాధ్యాయులకు కేవలం బోధనకు సంబంధించిన పనులను మాత్రమే అప్పగించాలన్నారు. అవసరమైతే ఉపాధ్యాయులకు సెల్ఫోన్లను నిషేధించి ప్రభుత్వమే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ డివైస్ యంత్రాలను అందజేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు డిఎలు పెండింగులో ఉన్నాయన్నారు. 12వ పిఆర్ సి కమిషన న్ను ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా నియమించలేదన్నారు. 11వ పిఆర్సి కమిషన్ అరియర్స్ కూడా చెల్లించలేదన్నారు. త్వరగా వీటన్నిటిని విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు జూన్ నెల జీతం ఇప్పటివరకు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కర్మయోగి యాప్లో ఉపాధ్యాయులు శిక్షణ పొందాల్సి ఉంటుందన్నారు. అందులో వివరాలను నమోదు చేసేందుకు సమయం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు బోధించలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, సుధాకర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, కర్నూలు జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

## జిల్లా ప్రాతినిధ్యాలు

### అనకాపల్లి

అనకాపల్లి విద్యాశాఖ అధికారి శ్రీ గిడ్డి అప్పారావు నాయుడు గారిని జూలై 16న కలిసి పలు ఉపాధ్యాయ సమస్యలపై అనకాపల్లి జిల్లా యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ ప్రాతినిధ్యం చేసారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రమోషన్లు, బదిలీలు కారణంగా కొత్తగా మంజూరు అయిన పోస్టుల పొజిషన్ ఐడీలు, క్యాడర్ స్ట్రెంత్ వివరాలను వీలైనంత తొందరగా డి.టి.ఓ.కి సర్కులేట్ చేయాలని కోరారు.

ఏప్రిల్ 2025లో జరిగిన స్పాట్ వ్యాల్యుయేషన్ మరియు సప్లీమెంటరీ స్పాట్ వాల్యుయేషయిన్ లో పాల్గొనిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇప్పటివరకు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని, క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్‌లో రీసెంట్ గా అపాయింట్ అయిన లాంగ్వేజ్ పండిట్లకు జీతాల నిమిత్తం, వారి సంఖ్యకు సమాన స్థాయిలో ఎగనెస్ట్ ఎస్.జి.టి. పోస్టులను కేటాయించాలని కోరారు. అన్ని పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు అరకొరగా సప్లై చేయబడ్డాయి. కాబట్టి ఆ విద్యా కిట్లను పూర్తిస్థాయిలో సప్లై చేయాలని డి.ఇ.ఓ. ని కోరారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను, మండల స్టాక్ పాయింట్ నుంచి ఆయా స్కూల్ లకు సొంత ఖర్చులతో రవాణా చేసిన, ఆయా స్కూల్ హెచ్ఎం లకు రవాణా బత్యమును వెంటనే మంజూరు చేయాలని, సర్వీస్ రెగ్యులరైజేషన్ / ఎన్ఓసి మొదలగు ప్రక్రియలలో జరుగుతున్న జాప్యమును నివారించాలని, హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులు బోధిస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు నిర్దిష్టమైన టైం టేబుల్ అనుసరించడానికి తగిన సూచనలు మరియు స్టేట్ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగం చేయడానికి కావలసిన సూచనలు, జెడ్.పి.హెచ్.ఎస్. గిడుటూరు, మాకవరపాలెం మండలం లో పని చేసి, తేదీ 25-08-2024 న మృతి చెందిన బి.శ్రీనివాసరావు, ఎస్.ఏ. ఇంగ్లీషు ఉపాధ్యాయుని యొక్క ఏపిజిఎల్ఐ, ఇ.ఎల్. మరియు పనిచేసిన కాలానికి జీతం బిల్లులు ఇప్పటికీ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్న సదరు జెడ్.పి.హెచ్.ఎస్. గిడుటూరు హెచ్.ఎం. బాబ్జి రావు గారి పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్దేశ్య పూర్వకంగా 36 మంది ఉపాధ్యాయుల జూన్ నెల జీతాల బిల్లులు సకాలంలో సబ్ మిట్ చేయడంలో అలసత్వం వహించి, వారి జీతాలు రాకపోవడానికి కారణమైన రావికమతం ఎం.ఇ.ఓ.1 గారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

చీడికాడ (మం), జెడ్.పి.హెచ్.ఎస్. బైలాపూడినందు స్కూల్ అసిస్టెంట్ - మాథ్స్ ఉపాధ్యాయులు జూన్ నెలలో రిటైర్ అవడం వలన అక్కడ ఒక్క మాథ్స్ ఉపాధ్యాయులు కూడా లేక విద్యార్థుల విద్య కుంటుపడుతుంది. కావున చీడికాడ గవర్నమెంట్ హై స్కూల్ నందు ఉన్న రెండు మాథ్స్ పోస్టులలో సర్ ప్లస్ లో ఉన్న ఒక మాథ్స్ అసిస్టెంట్ ను బయలపూడి హై స్కూల్ నందు నియమించాలని, అలాగే స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీతాల గురించి, ఏ.పి. మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు గురించి చర్చించగా, డీఈఓ స్పందిస్తూ ప్రతి సమస్యని సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. శ్రీలక్ష్మి, సహాధ్యక్షులు రొంగలి ఆక్కు నాయుడు, జిల్లా కార్యదర్శి జి.ఎస్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### కడప

ఇటీవల విద్యాశాఖ చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నందు ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025 ను ఉల్లంఘించి ఇష్టా రాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సావిత్రమ్మలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జులై 9వ తేదీ కడప డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన ధర్నా నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఇస్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు.

బదిలీల కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఈఓల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు.

అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయ కుండా అర్థ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించా రన్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టగా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని సవరించడంతోపాటు, నిర్లక్ష్యానికి, అక్రమాలకు బాధ్యులైన కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖధికారి హామీ ఇచ్చారన్నారు. ఎంఈఓ ల వైఖరిపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ లకు సైతం యుటిఎఫ్ పక్షాన ఫిర్యాదు చేశామన్నారు. బదిలీల కౌన్సిలింగ్ పూర్తయి 20 రోజులు దాటినా ఇంతవరకు ఎంఈఓ లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృత్తమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జూలై 9వ తేది డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

**శ్రీసత్యసాయి**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో అనంతపురం జెడ్.పి.కార్యాలయం నందు జెడ్.పి.పి.ఎఫ్. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఓ షబ్బీర్ మియాజ్, విజయ భాస్కర్ రెడ్డిలకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్యనిధి పే స్లిప్‌ల సమాచారం 2021 వరకు మాత్రమే అప్‌డేట్‌లో ఉన్నది. అది కూడా ఓసారి డిస్‌ప్లే కావడం లేదు, దానిని సరిదిద్దాలని, చిత్తూరు, కడప మరియు కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయుల యొక్క భవిష్య నిధి ఖాతాలు 2025 జూన్ వరకు అప్‌డేట్‌లో ఉన్నాయి.

కావున మన ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలను కూడా అప్డేట్ చేయాలని, అనామత్ ఖాతాలో ఉన్న సొమ్మును ఉపాధ్యాయులు యొక్క టోకెన్ నెంబర్లు ఆధారంగా సంబంధిత డీడీఓల ద్వారా తెప్పించుకొని వారి ఖాతాలకు వెంటనే జమ చేయాలని, ఉపాధ్యాయుల యొక్క భవిష్య నిధి లోన్ మరియు పార్ట్ ఫైనల్ అర్జీలనులను సత్వరమే పరిష్కరించాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల యొక్క భవిష్య నిధి ఖాతాలను ఎటువంటి తప్పులు లేకుండా రాష్ట్రస్థాయి కార్యాలయానికి పంపి వారి భవిష్య నిధిని, సమయానికి వారి ఖాతాలలో జమ కావడానికి కృషి చేయాలని యుటియఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ పక్షాన నేడు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి పాల్గొన్నారు.

**02.07.2025** ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలలో ఏర్పడిన పలు సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యా శాఖధికారి ఎం. ప్రసాద్ బాబుకి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు నారాయణ స్వామిలు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఎస్.ఏ. తెలుగు, ఎస్.ఏ. హిందీ ఉపాధ్యాయుల జాయినింగ్, రిలీవింగ్ తేదీలపై స్పష్టత ఇస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, రెగ్యులర్ ఉపాధ్యాయుల స్థానంలో ఎం.టి.ఎస్. ఉపాధ్యాయులు జాయిన్ అయిన స్థానాలలోని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, బదిలీ, పదోన్నతి అయిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐ.డి.లు క్రియేట్ చేసి జీతాలు త్వరగా అందేలా చూడాలి, స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు రెగ్యులర్‌గా పెట్టేటట్లు చర్యలు గైకొనాలని కోరారు.

**22.07.2025** ఇటీవల ఉమ్మడి అనంతపురం జిల్లా లో జరిగిన పాఠశాల సహాయకుల పదోన్నతులో వివిధ కారణాల చెత మిగిలి పోయిన అన్ని రకాల సబ్జెక్టులకు గతంలో ఇచ్చిన సీనియారిటీ ప్రకారం అందరికి అవకాశం కల్పించాలని యుటియఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ అనంతపురం జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్యలు ఎ.డి. శ్రీనివాసులు గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఉమ్మడి అనంతపురం జిల్లా నందు జూన్ మొదటి వారంలో నిర్వహించిన ఫీజికల్ సైన్స్ సబ్జెక్టు పదోన్నతులలో వివిధ కారణాల వల్ల ఇద్దరి పదోన్నతులను రద్దు చేయడం జరిగింది. ఆ ఇద్దరికీ పదోన్నతులు రద్దు చేయడం వల్ల ఏర్పడిన ఖాళీలను తదుపరి సీనియారిటీ లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం సంతోషాదాయకం. ఇదే విధంగా మిగిలిన సబ్జెక్టులకు పదోన్నతులు ఎందుకు నిర్వహించలేదో ఉపాధ్యాయులకు అర్థం కావడం లేదు కాబట్టి తదుపరి పదోన్నతులు పొందే ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుంది. అలాగే పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ పొందిన ఇద్దరు మున్సిపల్ ఉపాధ్యాయులు ప్రమోషన్ వద్దని రాతపూర్వకంగా నెలరోజుల క్రితం తెలియపరిచిన వారికి ఇంతవరకు పాఠశాలలు కేటాయించకపోవడంతో వారికి జీతాలు కూడా రాని పరిస్థితి ఏర్పడింది ఇది ఎంతవరకు సమంజసం. మిగిలి పోయిన అన్ని సబ్జెక్టులకు పదోన్నతులు నిర్వహించాలే కానీ ఒక్క ఫీజికల్ సైన్స్ సబ్జెక్టు కు మాత్రమే పదోన్నతి కల్పించడం పట్ల ఉపాధ్యాయులకు పలు రకాల అనుమానాలకు విద్యా శాఖ తావిచ్చినట్లు అవుతుంది. దీని అంతరార్థం ఏమిటో విద్యాశాఖ వారికే తెలియాలి. వీటన్నింటి పైన విచారించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోకపోతే తదుపరి రోజులలో ఉద్యమాలు చేపట్టడానికి మీరే అవకాశం కల్పించిన వారు అవుతారని తెలియజేస్తున్నాము.

కాబట్టి జరిగిన పొరపాటును సర్దిదిద్ది మిగిలి పోయిన అన్ని సబ్జెక్టు లకు గత సీనియారిటీ జాబితాల ప్రకారం పేపర్ ప్రకటన ఇచ్చి పదోన్నతులు కల్పించి అందరి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని యుటిఎఫ్ ఉమ్మడి అనంతపురము జిల్లా నాయకులు శెట్టిపి జయచంద్రారెడ్డి, రమణయ్య గోవిందరాజులు, లింగమయ్య సుధాకర్ ప్రవీణ్ లు డిమాండ్ చేశారు.

## ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

డిఎస్సి-2003 ఉపాధ్యాయులు, అర్హత గల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అనుసరించి పాత పెన్షన్‌ను వర్తింపజేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

డిఎస్సీ-2003 ఫోరం ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా జూలై 18న ధర్నా చేపట్టారు. ఏపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాకు సంఘీభావం తెలిపారు.

2004 నుంచి నూతన పింఛన్ విధానం (సిపిఎస్) అమల్లోకి వచ్చిందని, ప్రభుత్వ పరిపాలనా కారణాల వల్ల డిఎస్‌సి -2003 ఉపాధ్యాయుల నియామకాల్లో జాప్యమైందని గుర్తుచేశారు. అధికారుల తప్పిదం వల్ల తమకు పాత పింఛన్ విధానం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు తమకు పాత పింఛన్ పొందే అర్హత, హక్కు ఉందన్నారు. దేశంలో 16 రాష్ట్రాలు, రైల్వే, తపాలా, వంటి శాఖలు పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అధికారులకు మెమో మేరకు పాత పింఛన్ అమలు చేస్తున్నారని, ఉపాధ్యాయులకు మాత్రం అమలు చేయడం లేదని విమర్శించారు.

## 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి




పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ గత, ప్రస్తుత ప్రభుత్వానికి అనేకమార్లు వినతిపత్రాలు సమర్పించామన్నారు. స్వయంగా సిఎం, డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రికి తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫైల్ నంబరు 1273065 ద్వారా పాత పెన్షన్‌కు అర్హత కలిగిన ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను సేకరించి ఐదేళ్ల తాత్సారం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోని ముగ్గురు ఐఏఎస్‌లకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ మంజూరు చేస్తూ మంజూరు చేయకపోవడంలో దిగువస్థాయి ఉద్యోగులకు ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో ఫోరం జిల్లా కన్వీనర్, రాష్ట్ర కన్వీనర్, సహాయ కన్వీనర్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం

డిఎస్సి 2003 ఉపాధ్యాయులు ఫోరం ఆధ్వర్యంలో పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు జూలై 18న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆ ఫోరం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ దేశంలోని 16 రాష్ట్రాలు 1-9-2004కు ముందు నోటిఫై అయిన పోస్టులకు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేసాయని, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా 11వేల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఇప్పటికే మన రాష్ట్రంలో జీవో 2140, ప్రకారం ముగ్గురు ఐఏఎస్‌లకు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించారన్నారు. కాని దిగువ తరగతికి చెందిన ఉద్యోగులకు కూడా మెమో 57 అమలు చేసి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వినతినిచ్చారు.

ప్రధానకార్యదర్శి, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండును పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని, లేకుంటే న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామన్నారు. ధర్నాకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఫ్యాప్టో, యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, సీనియర్ నాయకులు కె.విజయగౌరీ పాల్గొని మద్దతు తెలిపారు.

### విశాఖపట్నం

సిపిఎస్ అమలు తేదీ కంటే ముందే వెలువడిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగానికి ఎంపిక కాబడి, ఇతరత్రా కారణాల వలన ఆలస్యంగా ఉద్యోగాల్లో చేరిన సిపిఎస్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్రప్రభుత్వ మెమో 57 ప్రకారం పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. జూలై 18న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా నిర్వహించారు.

ఫోరం నాయకులు మాట్లాడుతూ 2003 డిఎస్సి నోటిఫికేషన్ సమయంలో ఒపిఎస్ అమలులో ఉండగా, 2004 తర్వాత అపాయింట్‌మెంట్ సమయానికి ఎన్‌పిఎస్ రావడంతో సదరు ఉద్యోగులకు ఎన్‌పిఎస్ అమలు చేయడం జరిగిందని తెలిపారు. అయితే దేశంలోని గోవా, కర్ణాటక, మహారాష్ట్ర తదితర 16 రాష్ట్ర ప్రభుత్వాలు, భారతీయ రైల్వేలు, తపాలా, సెంట్రల్ బెటాలియన్ ఫోర్స్‌లు తమ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం వెలువరించిన మెమో 57ను అనుసరించి పాతపింఛన్ పునరుద్ధరించడం జరిగిందని, అటువంటప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పునరుద్ధరించరని ప్రశ్నించారు.

యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి శిబిరాన్ని సందర్శించి, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జాకీర్ ఆలీ, బి. సన్నిబాబు, ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు

కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం డిఎస్ సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 18 ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద డిఎస్సి 2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో వందల మంది ఉపాధ్యాయులు తమకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ భారీ ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ తమది డబల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 2003లో నోటిఫికేషన్ ఇచ్చి ప్రక్రియ అంతా పూర్తయినప్పటికీ అప్పటి ప్రభుత్వం కావాలనే నియామక ఉత్తర్వులు ఆలస్యంగా ఇచ్చిందని, 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమల్లోకి తెచ్చిందని తెలిపారు.

సిపిఎస్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత తమకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు కాబట్టి తమకు పాత పెన్షన్ విధానం వర్తించదని రాష్ట్ర ప్రభుత్వం కావాలనే మోసం చేస్తోందని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మెమో 57 ఇచ్చి వీరందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చెప్పిందని, దేశంలో 16 రాష్ట్రాల్లో ఈ విధానం అమలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, తపాలా శాఖ వంటి వాటిల్లోనూ తమ ఉద్యోగులకు ఈ మెమోను అమలు చేసి న్యాయం చేశాయని, అయితే ఆంధ్రప్రదేశ్ ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. ఇదే మెమో 57 ఆధారంగా రాష్ట్రంలో ముగ్గురు ఉన్నత ఐఎఎస్ అధికారులకు పాత పెన్షన్ వర్తింపజేస్తూ జిఒ ఇచ్చారని, అధికారులకు ఒక న్యాయం ఉపాధ్యాయులకు ఒక న్యాయమా, ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు. ఆగస్టులో జరగనున్న శాసనమండలి సమావేశాల్లో ఈ విషయంపై తన గొంతు వినిపిస్తానని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయకపోతే ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెఎసి చైర్మన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. రవికుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యక్రమానికి మద్దతుగా ప్రసంగించారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా కన్వీనర్లు పాల్గొన్నారు.

**కృష్ణా**

రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జూలై 18న కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏపీజెఏసి సెక్రటరీ జనరల్ కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57కు లోబడి అర్హులైన ప్రతి ఒక్కరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ అమలులోకి రాకముందు కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ల ద్వారా నియమించిన ఉద్యోగులకు పాత పెన్షన్ అవకాశం కల్పిస్తూ విడుదల చేసిన మెమో 57ను అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరో బిఆర్‌టిఎస్ రోడ్ ఉద్యమం చూస్తారని స్పష్టం చేశారు.

ఫోరం రాష్ట్ర కన్వీనర్‌లు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన మెమోకు 5 ఏళ్ళ కాలం పూర్తయినప్పటికీ దాన్ని రాష్ట్రంలో అమలుచేయడం లేదని, ఈ నెలలో దీనికి సరైన పరిష్కారం చూపకపోతే ఆగష్టులో విజయవాడలో మహోద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఈ ధర్నాలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు, ఏపీసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డిపిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కన్వీనర్లు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరు**

డి.ఎస్.సి.-2003 ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట జూలై 18న ధర్నా చేయగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమలు కాకముందే 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఎంపిక పూర్తయ్యిందని, కానీ సాంకేతిక కారణాల వల్ల నియామకాలు ఆలస్యమయ్యాయని చెప్పారు. అయినా 2004 సెప్టెంబర్ తర్వాత నియామకాలు పొందారనే పేరుతో పాత పెన్షన్ కాకుండా సిపిఎస్ అమలు చేయటం అన్యాయమన్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఒపిఎస్ కోసం పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోట్లేదన్నారు. అప్పట్లోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మోమె 57 ప్రకారం నోటిఫికేషన్ పాత పెన్షన్ పరిధిలో ఉంటే చేరిక ఆలస్యమైనా పాత పెన్షన్ వర్తిస్తుందని చెప్పారు. దేశంలోని దాదాపు 15 రాష్ట్రాల్లో మెమో 57ను అమలు చేశారని, రాష్ట్రంలోని ముగ్గురు ఐఎఎస్ అధికారులకు కూడా వర్తింప చేశారని, కానీ రాష్ట్రంలో 13 వేల మంది టీచర్లకు మాత్రం వర్తింప చేయలేదని విమర్శించారు. తక్షణమే ఒపిఎస్ వర్తింప చేసేందుకు చర్యలు తీసుకోకుంటే పోరాటం ఉధృతం అవుతుందని ఉద్ఘాటించారు. ఉపాధ్యాయులకు పిడిఎఫ్ అండగా ఉంటుందన్నారు.

ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఒపిఎస్ కోసం ఎదురు చూస్తున్నామని, ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించొద్దని అన్నారు. ధర్నాకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్రావు, ఎపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయకులు, ఎపిటిఎఫ్ 257 అధ్యక్షులు, ఎస్‌టియు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ మద్దతు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ పోరాడతామని చెప్పారు. ధర్నాలో ఫోరం జిల్లా కన్వీనర్, నాయకులు, యుటిఎఫ్ నాయకులు జి.వెంకటేశ్వరరావు, ఎం.కోటిరెడ్డి పాల్గొన్నారు.

**ప్రకాశం**

మెమో 57 ప్రకారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు ఐక్య పోరాటాలు చేపట్టాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. శుక్రవారం నాడు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్

పునరుద్ధరింప చేయాలని డిమాండ్ చేస్తూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులు ప్రకాశం భవన్ వద్ద ధర్నా చేపట్టారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరమ్ నాయకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ కె అబ్దుల్ హై, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాం జనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్ అమలుకు ముందే నోటిఫి కేషన్ వెలువడి, సిపిఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన ఉద్యో గులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

2003లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయులు పాత పెన్షన్‌కు అర్హులు. సీపీఎస్ అమలుకు ముందే ఈ నియామక ప్రక్రియ పూర్తయిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 57ను అమలు చేయకుండా ఉపాధ్యాయులను న్యాయ హక్కు నుండి వంచిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తీసుకున్న తప్పుడు నిర్ణయాన్ని ఉద్యోగులు రాజకీయంగానే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పెన్షనర్స్ అసోసి యేషన్ ఈసీ మెంబర్, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సీపీఎస్ సంఘ నాయకులు, డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్, డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఫోరం నాయకురాలు తదితరులు మాట్లాడారు. అనంతరం కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై. వెంకటరావు, ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

రాష్ట్ర ప్రభుత్వం 2004లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ పలు కారణాల వల్ల 2009 లో నియామకం పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిఎస్సి 2003 ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కేంద్రం విడుదల చేసిన మెమో 57 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిఎసిసి 2003 ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ఫోరం కన్వీనర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 16 రాష్ట్రాలలో అమలుపరిచిన మెమో 57ను ఈ రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 2003 ఉపాధ్యాయుల ఫోరమ్ కన్వీనర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి ప్రభుత్వం వెంటనే 2003 ఉపాధ్యాయులకు మేము 57 రద్దుచేసి పాత పెన్షన్ను అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమ ఉదతం చేస్తామని పిలుపునిచ్చారు. అనంతరం మాసా ప్రసాద్ మాట్లాడుతూ 2003 ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పాత పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వంపై ఆర్థిక భారం కూడా ఉండన్నారు. తక్షణమే మెమో 57ను అమలు చేసి పాత పెన్షన ఇవ్వాలని కోరారు. కన్వీనర్లు తదితరులు మాట్లాడుతూ ఫోరం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు వచ్చే నెలలో విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ, సీనియర్ నాయకులు పి.బాబురెడ్డి, ఏపీటీఎఫ్ 257 నాయకులు, బిటిఎ నాయకులు, ఏపిటిఎఫ్ 1938 నాయకులు, ఎస్‌టియు నాయకులు, ఏపియుఎస్ నాయకులు, ఆర్‌టిఏ నాయకులు తదితర సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

**చిత్తూరు**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ 2003 ఉపాధ్యాయ ఫోరం నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా 2003లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట జూలై 18న ధర్నా చేశారు.

ఈ సందర్భంగా 2003 ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా 2003లో బాధ్యతలు స్వీకరించిన వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేయడం అత్యంత దారుణం అన్నారు. జీవో నెంబర్ 57 వెంటనే అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 57 ప్రకారం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల విషయంలో మెలిక పెట్టడం సరికాదన్నారు. 2003 నుండి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

2003 ఉపాధ్యాయుల పోరాటానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు జీవి రమణ, జిల్లా ప్రధానకార్యదర్శి మణిగండన్, ఎస్‌టియు నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందించారు.

**కడప**

డిఎస్సి -2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్ చేశారు. జూలై 18న కలెక్టర్ కార్యాలయం వద్ద డిఎస్సి-2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా మాట్లాడుతూ అప్పట్లో కేంద్రంలో ఉన్న పాలకపక్షం, ప్రతిపక్షం పెన్షన్ భారాన్ని తగ్గించుకోవటానికి కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి ఈ సిపిఎస్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేశారని పేర్కొన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2003లో డిఎస్‌సి నోటిఫికేషన్ పాత పెన్షన్ విధానంతో ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. గత కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఉచితంగా నోట్ పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ





ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రామగిరి (మం) శాఖ ఆధ్వర్యంలో రోజున గంతిమర్రి పంచాయతీ లోని గంతిమర్రి, కలికివాండ్లపల్లి పెనుబోలు ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర యుటియఫ్ శాఖ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడం అనే పిలుపును రామగిరి మండల శాఖ అందుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వడం హర్షణీయమని, స్వర్గీయ శ్రీ సత్యనారాయణ దుర్భాకుల వారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీ వేదవ్యాస్ దుర్భాకుల సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. సుమారు 14 వేల 650 రూపాయల విలువగల పుస్తకాలు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గంతి మర్రి పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ అక్కులప్ప, విద్యా కమిటీ వైస్ ఛైర్మన్ లక్ష్మీదేవి, గ్రామ పెద్దలు బాలరాజు, నాగరాజు, మూర్తి, అనిల్, చంద్ర తదితరులతో పాటు రామగిరి మండలం యుటియఫ్ అధ్యక్షులు బాలగొండ్ల శివయ్య, మండల యూటీఎఫ్ నాయకులు గోపాల్ రెడ్డి, గడ్డం రామ్మోహన్, శివారెడ్డి ఉమా మహేశ్వర రావు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్‌లో చేరిక

యుటిఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని పసుపుల శేషగిరిరావు యుటిఎఫ్‌లో చేరారు. జూలై 18న కడపలోని యుటిఎఫ్ భవన్‌లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు ఆధ్వర్యంలో ఆయన యుటిఎఫ్‌లో చేరారు. ముందుగా యుటిఎఫ్ నాయకులు శేషగిరిరావు విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, ఉపాధ్యాయ సంక్షేమానికి పాటుపడ్డాడన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకునిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారన్నారు. ఆయన చేరికతో యుటిఎఫ్ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడుతూ యుటియఫ్ భావ జాలానికి, తన భావజాలానికి దగ్గరి సంబంధం ఉన్నప్పటికీ కొన్ని కారణాలవల్ల ఇతర సంఘాలలో పనిచేయాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల యుటిఎఫ్ రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుండటం, సంఘం సిద్ధాంతాలకు ఆకర్షితుడనై యుటిఎఫ్‌లో చేరానన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు డి.సుజాతరాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, పెండ్లిమర్రి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. సుబ్బారావు, కె. సూర్య కుమార్, కడప నగర ప్రధాన కార్యదర్శి హిఫాజుతుల్లా, నాయకులు శివ శంకర్ పాల్గొన్నారు.

**కడప**

2003 డిఎస్‌సి నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జూలై 18న కర్నూలు నగరంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటి, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయ రాజు, బిటిఎ జిల్లా గౌరవ అధ్యక్షుడు, అప్టా జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని అమలు చేయరాదన్నారు. ఒపిఎస్ విధానం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒపిఎస్ అమలకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి ఉపాధ్యాయ సంఘాలు అండగా పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## పరారీ లేక అదృశ్యంలో ఉన్న ఉద్యోగి యొక్క భార్యకు కారుణ్య నియామకమునకు అనుమతినిస్తూ ఏపీ స్టేట్ సబర్డినేట్ సర్వీసురూల్స్ 1996 ను సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education- Providing appointment under Compassionate grounds to Smt L.Vasantha, W/o Sri L.Nooka Raju, Office Subordinate, Government High School, Kotauratla, Erstwhile Visakhapatnam District. whose husband was absconded and disappeared, duly relaxing the upper age limit of 45 years – Permission- Accorded - Orders- Issued.

**SCHOOL EDUCATION (SERVICES.I) DEPARTMENT**

**G.O.RT.No. 179** **Dated: 09-05-2025**

**Read the following:**

1. G.O.Ms. No. 378, GA (Ser.A) Dept., dt. 24.08.1999.
2. Circular Memo No. 60681/Ser.A/2003-1, GA (Ser.A) Dept., dt:12.08.2003.
3. Govt. Memo No.59011/Ser.G/2004-1, GA (Ser.G)Dept., dt:3.6.2004.
4. From the Director of School Education, Lr.Rc.No. 1365124/Estt.V.1/2021, Dated: 12/03/2021.
5. From the Commissioner of School Education, Lr.Rc.No.1365124/Estt.V.1/2021, Date:26/12/2021.
6. Govt. Memo. No. 1578554/Ser.I/A1/2024, Dt. 13.04.2023.

****

**ORDER :**

In the circumstances reported by the Director of School Education in his letters 4th and 5th read above, Government after careful examination of the matter, hereby accord permission to the Director of School Education, to provide appointment on compassionate grounds to Smt.L.Vasantha, W/o Sri L.Nooka Raju, Office Subordinate, Government High School, Kotauratla, Erstwhile Visakhapatnam District, whose husband was absconded and disappeared, duly relaxing the upper age limit of 45 years prescribed under Rule 12 of APSSS Rules 1996, as an exceptional case, subject to fulfilment of all other conditions as provided in rules with regard to compassionate appointment.

2. The Director of School Education shall take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVT. OF A.P.)**

**KONA SASIDHAR**

SECRETARY TO GOVERNMENT

****

## ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ నీడ్స్ ఉన్న పిల్లలను చేర్చుకొనుట గురించి ఉత్తర్వు

**PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SAMAGRA SHISKHA, ANDHRA PRADESH: AMARAVATI**

**Present: Sri. B. Srinivasa Rao., I.A.S.,**

**Rc.No. SS-23021/74/2022-IED KGBV-SSA**

**Dt.02/06/2023**

**Sub:** - APSS - IE Wing - Providing Admissions to Children with Special Needs (CwSN) in Government and Government aided schools without showing any discrimination – Orders issued – Reg.

**Ref:**
1. D.O. letter No. 3-5/2021-IS.18 of the Additional Secretary of Department of School Education and Literacy, Ministry of Education, New Delhi dated on 1st August, 2022
2. The Rights of Persons with Disabilities Act, 2016 dated 0n 27th December, 2016

****

Attention of all the District Educational Ofcers & Ex-Ofcio District Project Coordinators and all the Additional Project Coordinators of Samagra Shiksha in the State is invited to the references cited and are informed that the Additional Secretary of Department of School Education and Literacy, Ministry of Education, New Delhi requested for maintaining of pupil teacher ratio (CwSN: Special Educators) in Elementary and Secondary schools vide reference 1st cited.

In the reference 2nd cited, the Government of India issued orders for providing various provisions to Children with Special Needs in Rights of Persons with Disabilities Act-2016. The Act clearly stated that I) admit children with special needs without discrimination and provide education and opportunities for sports and recreation activities equally with others and II) ensure that the education to persons who are blind or deaf or both is imparted in the most appropriate languages and modes and means of communication in chapter-III

In point number 31 (I) in Chapter-VI of RPWD act-2016 it is mentioned that "notwithstanding anything contained in the Rights of Children to Free and Compulsory Education Act, 2009, every child with benchmark disability the age of Six to eighteen years shall have the right to free education in a neighborhood school, or in a special school of his

choice which was mentioned in point number 31 (I) in Chapter-VI of RPWD act-2016".

Inclusive education is a human right issue. Every child with special needs has a right to receive education in the neighborhood school.

Therefore every school is an inclusive school. The right to education in the neighborhood school is granted to every child with special needs.

Section 3 of the Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009 provides for free and compulsory education to all children from 6-14 years of age. This also includes children with learning disabilities. Clause (c) of sections 8 and 9 of the Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009 casts a duty on the appropriate Government and local authority to ensure that the child belonging to weaker section and the child belonging to disadvantaged group are not discriminated against and prevented from pursuing and completing elementary education on any ground.

**It came to know that some of the Head Masters of the Primary Schools and High Schools are not allowing for admissions of CwSN which is discrimination on the guidelines issued by Rights of Persons with Disabilities Act-2016.**

**Guidelines regarding Admission of Children with Special Needs**

- Every identified Children with Special Needs in the age group of 6 to 18 years shall be enrolled in the neighborhood schools without any discrimination.
- Every Children with Special Needs shall be enrolled in classes according to their age.
- No child shall be denied admission in school due to absence of related documents.
- The Children with Special Needs shall be enrolled throughout the academic year.
- It is mandatory to mention regarding the placement of CwSN such as Bhavitha Center, Home Based Education against his/her name in the admission forum/ attendance register.
- A separate register shall be maintained for the students under Home Based Education in every school for their coverage report/attendance.
- Attendance will be exempted to CwSN who are sufering with severe/Profound disabilities and bedridden children (100% disability mentioned in the SADAREM Certificate).

Therefore all the DEOs/APCS are requested to issue strict instructions to all the Head Masters of Primary and High Schools not to show any discrimination for providing admissions to CwSN in Government and Government Aided Schools duly following the Rights of Persons with Disabilities Act-2016.

Encl.: As above.

**B Srinivasa Rao I A S**
STATE PROJECT DIRECTOR
Samagra Shiksha

***

## ఉద్యోగుల జీతాల చెల్లింపుపై ఎస్‌బిఐతో ఒప్పందం

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**INSTITUTIONAL FINANCE**

**Circular Mem No.2745769 Dated: 03.07.2025**

**Sub:** Public Srvices - Memorandum of Understanding with State Bank of India - S ate Government Sa lary Package (SGSP) - Certain instructions issued - Regarding.

**Ref:** Memora dum of Understanding with State Bank of India State Govern ent Salary Package (SGSP), Dated: 20.03.2025.

***

In the r ference cited, the Principal Secretary, Finance Department, Govt of Andhr Pradesh has executed Memorandum of Understanding with the State Ban of India for the Regular Employees of the State Government under SGSP p ckage (Features of SGSP is enclosed).

2. This is fo necessary informa tion.

**RONALD ROSE DINAKARAN**
SECRETARY TO GOVERNMENT (B&IF)

***

## 2018-19 నుండి 2023-24 విద్యా సం॥లలో వేసవి సెలవుల్లో పనిచేసిన వారికి ఎరండ్ లీవు ప్రీజర్వేషన్ చేయాలని ఉత్తర్వులు

**PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION :: ANDHRA PRADESH: AMARAVATI**
**Present: Sri Vijay Rama Raju, V.,I.A.S,**
**Rc.No.ESE02-11021/215/2020-MODAL SCHOOL-CSE,Dt: 17-07-2025**

**Sub:** School Education-AP. Model Schools - Prevention of staff from availing summer vacation to look after the admission work or any other official work assigned by the CSE/RJD/DEO during summer vacation for the academic years from 2018-19 to 2023-24 proportionate Earned leave preservation - Orders - Issued - Reg.

# కాసులమ్మ కుటుంబానికి

## యు.టి.ఎఫ్. ఫ్యామిలీ వెల్ఫేర్ చెక్ అందజేత



ఇటీవల మృతి చెందిన అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా నాయుడు పాకలు ఉపాధ్యాయుని దూలి కాసులమ్మ కుటుంబానికి గోదావరి యు.టి.ఎఫ్. ఫ్యామిలీ వెల్ఫేర్ పథకం కింద మూడు లక్షల రూపాయలు చెక్కును యుటిఎఫ్ ప్రతినిధులు అందజేశారు. జూలై 18న స్థానిక ఎం.ఆర్.సి. నందు జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ ఎ.ఎస్.ఆర్.జిల్లా ప్రధాన కార్యదర్శి కోసుకృష్ణ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.గోదావరి యు.టి.ఎఫ్,ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ, తూర్పుగోదావరి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఆధ్వర్యంలో ఈ 3 లక్షల రూపాయలు చెక్కును పంపిణీ చేస్తున్నామని బాధ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు 372 మంది మరణించారని వారి కుటుంబాల వారికి 6,56,88,875/- పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. యుటియఫ్‌లో సభ్యులుగా ఉంటూ... ఎఫ్.డబ్ల్యు.ఎస్. చేరిన వారికి ఎప్పుడూ కూడా అండగా ఉంటామని తెలిపారు.

కావున కొత్తగా వచ్చినటువంటి ఉపాధ్యాయులందరూ కూడా యుటియఫ్ లో సభ్యత్వం తీసుకొని ఎఫ్.డబ్ల్యు.ఎస్.లో చేరవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, తేజ మండల గౌరవ అధ్యక్షులు కుశలన్న,ప్రధాన కార్యదర్శి కె.వి. రాఘవులు, సహధ్యక్షులు రమణమ్మ,జగదీష్, ఎఫ్.డబ్ల్యు.ఎస్. చిన్నారావు,కమలారత్నం, అప్పారావు, నాగన్న దొర, మధు, అబ్బాయి రెడ్డి, కృష్ణ, బాలరాజు, వెంకటేశ్వరరావు కాసులమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**Read:** 1. Progs.Rc.No.256/A 1/APMS/2015, Dt.29.06.2018 of the Commissioner of School Education & Ex.Officio Project Director, APMS/RMSA, AP., lbrahimpatnam, Amaravati.

2. Orders at Note#80 of the Director of School Education, AP., Amaravati.

***

**ORDER:**

The attention of all the District Educational Officers in the State are invited to the reference read above, wherein in the reference 1st read above, the Commissioner of School Education & Ex.Officio Project Director, APMS/RMSA, AP., lbrahimpatnam, Amaravati has issued orders for preservation of Earned leave proportionately to the Principals of AP.Model Schools only for prevention of summer vacations during the years 2015-16, 2016-17 and 2017-18.

Further they are informed that, certain representations received with regards to sanction of Earned leave to the Principal/Principal(FAC) who are actually involved in the admission work or any other official work assigned by the CSE/RJD/DEO during the summer vacation for the Academic years from 2018-19 to 2023-24.

In this connection, the Director of School Education, AP., is pleased to accord permission to the District Educational Officers concerned in the State to sanction the Earned Leave to the Principal/Principal (FAG) who are actually involved in admission work or any other official work assigned by the CSE/RJD/DEO during summer vacation for the Academic years from 2018-19 to 2023-24.

Therefore, the District Educational Officers concerned in the State are hereby instructed to take necessary action for preservation of Earned leave proportionately to the Principal/Principal (FAG) of AP.Model Schools in the State, those who are actually involved in the admission work or any other official work assigned by the CSE/RJD/DEO during the summer vacation for the academic years 2018-19 to 2023-24 for prevention of summer vacations, duly verifying the work done statement, attendance and all other evidences of the concerned Principal/Principal(FAC) in the similar manner where the orders issued for proportionate earned leave preservation for the academic years 2015-16, 2016-17 and 2017-18. And make necessary entries in the Service Register of the individuals without fail.

**VIJA Y RAMA RAJU V**
Director of School Education

***


### ఐక్య ఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

### ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

# సదస్సులు - సమావేశాలు



శ్రీకాకుళం



విజయనగరం


విశాఖపట్నం


అనకాపల్లి


పాడేరు



పశ్చిమగోదావరి


ఏలూరు


విజయవాడ


కృష్ణా


గుంటూరు



తెనాలి


పల్నాడు


బాపట్ల



ప్రకాశం



నెల్లూరు

RNI : APMUL/2019/80460 VOL - 6 ISSUE - 08 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 26/07/2025 Date of Posting : 1,2 /08/2025 Lic.No.D/VJ/159/2024-26

# సదస్సులు - సమావేశాలు



చిత్తూరు



అన్నమయ్య



కడప



కర్నూలు



అనంతపురం



ధర్మవరం

## డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని నిరసనలు



పశ్చిమగోదావరి



చిత్తూరు



కృష్ణా



కడప



కర్నూలు



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సమావేశం



శ్రీ అహ్మద్ హుస్సేన్, తెనాలి (మం), గుంటూరు జిల్లా వారి ఉద్యోగ విరమణ సందర్భంగా ఐక్యఉపాధ్యాయకు విరాళం రూ.5000లు

TO

______________________________________

______________________________________

______________________________________